నమస్తే తెలంగాణ

వికారాబాద్

వాతావరణం
గరిష్ఠం 29.8°
కనిష్ఠం 11.7°

బుధవారం 3, జనవరి 2018 ntnews.com ntvikarabad.com పేజీలు : 16



నవాబుపేట : మండల కేంద్రంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు

కేసీఆర్ పాలనలో ప్రజలు సుభిక్షం

2

- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం
- రైతులకు నూతన సంవత్సరం కానుక
- ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు
- నిరంతర ఉచిత విద్యుత్‌పై అంతటా హర్షం
- సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు



వందశాతం ఉత్తీర్ణతకు..

ప్రణాళికతో ముందుకు..

పదో తరగతి పరీక్షలపై జిల్లా విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించినది. మెరుగైన ఫలితాలను సాధించేందుకు యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళుతున్నది. గతేడాది అత్యధికంగా విద్యార్థులు ఫెయిలవడంతో ఈసారి ఆ పరిస్థితి పునరావృతం కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నది. మార్చి రెండోవారంలో టెన్త్ పరీక్షలు ప్రారంభం కానుండగా ఇప్పటికే అన్ని పాఠశాలల్లో ప్రత్యేక తరగతులను ప్రారంభించింది. సుమారు 90 శాతం మేర సిలబస్ కూడా పూర్తవగా మరో పదిహేను రోజుల్లో ముగించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడమే కాకుండా, ఒక్కో ఉపాధ్యాయుడు ఒక్కో విద్యార్థిని దత్తత తీసుకొనే వినూత్న కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. ఇక ప్రత్యేక తరగతులకు ఏ ఒక్క ఉపాధ్యాయుడు గైర్హాజరు కాకుండా ఉన్నతాధికారులు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. అంతేకాకుండా మ్యాథ్స్, ఇంగ్లిష్‌ల్లో అధికంగా తప్పుతుండడంతో ఆయా సబ్జెక్టులపై కూడా ప్రత్యేక చర్యలు చేపట్టారు. మరోవైపు గతేడాది సీసీ కెమెరాలు ఏర్పాటు చేయని పరీక్షా కేంద్రాల్లో ఈ ఏడాది అమర్చేందుకు ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. జిల్లావ్యాప్తంగా 160 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలున్నాయి. ఈ ఏడాది పది పరీక్షలకు మొత్తం 14,896 మంది విద్యార్థులు హాజరు కానుండగా, ఇందులో రెగ్యులర్ 12,950 మంది కాగా, ప్రైవేట్ 1664 మంది ఉన్నారు. పదో తరగతిలో జిల్లాలో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రయత్నిస్తామని డీఈవో రేణుకాదేవి పేర్కొన్నారు. అలాగే ఈ ఏడాది అన్ని పాఠశాలల్లో నూ ఉత్తీర్ణత శాతం పెరిగేలా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో సూచించారు.

- వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ

- పదో తరగతి పరీక్షలపై పకడ్బందీగా ముందుకెళ్తున్న జిల్లా విద్యాశాఖ
- కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు
- 90 శాతానికిపైగా సిలబస్ పూర్తి
- వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయుల దత్తత
- పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు సర్కార్ యోచన
- యాక్షన్‌ప్లాన్ అమలుపై తనిఖీలకు ప్రత్యేక బృందాలు
- టెన్త్‌లో వంద శాతం ఉత్తీర్ణతకు కృషి
- డీఈవో రేణుకా దేవి

16

జిల్లా కలెక్టర్‌గా

సయ్యద్ ఒమర్ జలీల్

- ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ: జిల్లా కలెక్టర్‌గా సయ్యద్ ఒమర్ జలీల్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మైనార్టీ సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న ఆయనను కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ ఆదేశాలు జారీ చేశారు. ఒమర్ జలీల్ 1998 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందినవారు. ఇక్కడ పనిచేసిన దివ్య ఆదిలాబాద్ కలెక్టర్‌గా బదిలీపై వెళ్లడంతో రంగారెడ్డి కలెక్టర్ రఘునందన్‌రావు ఇన్‌చార్జి కలెక్టర్‌గా వ్యవహరించారు. కొత్త కలెక్టర్ ఒమర్ జలీల్ నేడు బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

జిల్లాను నెంబర్‌వన్‌గా చేస్తా..

- అధిక నిధులు తెచ్చి అన్ని విధాలుగా అభివృద్ధి
- రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

14

నగరంలో రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఇన్‌చార్జి జేసీ సంధ్యారాణి



నేడు కొడంగల్‌కు డిప్యూటీ సీఎం మహమూద్ అలీ రాక

అన్ని వర్గాల వారికి సీఎం సమన్యాయం

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఇమాం, మోజంల వేతన చెక్కుల వితరణ

మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి

కొడంగల్, నమస్తే తెలంగాణ : అన్ని వర్గాల వారికి సమన్యాయం చేపట్టే విధంగా సీఎం కేసీఆర్ అద్భుత పాలన కొనసాగుతుందని, సీఎం పాలనా దక్షతకు అన్ని వర్గాల వారు జేజేలు పలుకుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి అన్ని వర్గాలు సంతృప్తితో అభివృద్ధి చెందే విధంగా ఎన్నో అద్భుత సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ అన్ని వర్గాల వారి మన్ననలను పొందుతున్నారని, గతంలో రాష్ట్రంలోని ఏ నాయకుడికి రాని ఆలోచనా విధానంతో పాలన చేపడుతూ దేశానికే తెలంగాణ ఓ తలమాణికంగా వెలుగొందే విధంగా సీఎం కృషి కొనసాగుతుందన్నారు. అంతరించిపోతున్న చేతి వృత్తుల వారికి చేయూతను అందిస్తూ వారి సంక్షేమానికి బడ్జెట్‌లో కోట్లాది నిధులను కేటాయించినట్లు తెలిపారు. గొర్రెల కాపరులను యజమానులుగా తీర్చి దిద్దేందుకు గొర్రెల పెంపకం చేపట్టుకునే విధంగా వారికి 75శాతం సబ్సిడీతో గొర్రెపిల్లలను అందించడం, మత్స్యకారులకు ఉచితంగా వివిధ రకాల చేప పిల్లలను పంపిణీ చేపట్టి చెరువుల్లో పెంపకం చేపట్టుకునేందుకు ప్రోత్సాహం అందించడం వంటి ఎన్నో అద్భుత పథకాలను తెలంగాణలో కొనసాగుతున్నాయని తెలిపారు, ప్రస్తుతం గొర్రెలను ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకొంటున్నామని, సీఎం పథకంతో రానున్న రోజుల్లో గొర్రెలను ఎగుమతి చేపట్టే స్థాయికి గొర్రెల కాపరులు ఎదిగే అవకాశం ఏర్పడిందన్నారు. అదే విధంగా రాష్ట్రంలో మత్స్య సంపద వృద్ధి చెంది మత్స్యకారుల అభివృద్ధి చేకూరనుందన్నారు. తెలంగాణలోని అన్ని దేవాలయాలకు దూప,దీప నైవేద్యాలు పెట్టేందుకు ప్రత్యేక పథకాన్ని చేపట్టినట్లుగానే ముస్లింలకు మసీదుల్లో ప్రార్థనలు చేసే ఇమాం, మోజంలకు గౌరవ వేతనం క్రింద నెలకు రూ.1000లు అందించే పథకాన్ని కేసీఆర్ ఇటీవలే ప్రారంభించడం జరిగిందన్నారు. మైనారిటీల సంక్షేమానికి కూడా టీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉండటం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు.

ఇందులో భాగంగా డిప్యూటీ సీఎం మహమూద్ ఆలీ బుధవారం కొడంగల్‌కు విచ్చేయనున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు డిప్యూటీ సీఎం సమావేశం ప్రారంభం కానుందని, ఇందులో ఇమాం, మోజంలకు వేతన చెక్కులను అందించడం జరుగుతుందన్నారు.

నియోజకవర్గ పరిధిలో మొత్తం 81 మసీదులు ఉన్నాయని వాటికి సంబంధించి 162 మందికి వేతన చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. దీంతో పాటు మైనారిటీల కమ్యూనిటీ భవన నిర్మాణానికి గాను రూ.25లక్షలు మంజూరు కావడం జరిగిందని, త్వరలో టెండర్ పనులు పూర్తి కానున్నట్లు తెలిపారు. అదే విధంగా మైనారిటీ మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకుగాను కుట్టు శిక్షణను అందించి వారికి కుట్టు మిషన్‌లు కూడా అందించే అద్భుత పథకం ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. మైనారిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పథకాలను, వాటిని సద్వినియోగం చేసుకునేందుకు డిప్యూటీ సీఎం ముస్లింలకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కావున నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్ మండలాల ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని పథకాలపై అవగహన కలిగి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ గౌసన్, ఖైసర్, ఇంతియాజ్, ముక్తర్, ఇంతియాజ్. మద్దూర్ మండల నాయకులు సలీం తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ చైర్‌పర్సన్‌కు ఇన్‌చార్జి జేసీ శుభాకాంక్షలు



జడ్పీ చైర్ పర్సన్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న జేసీ సంధ్యారాణి

వికారాబాద్, కలెక్టరేట్ : జడ్పీ చైర్ పర్సన్ సునీతారెడ్డికి వికారాబాద్ జిల్లా ఇన్‌చార్జి జేసీ సంధ్యారాణి మంగళవారం నగరంలోని ఆమె నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామాల అభివృద్ధికి పాటు పడాలని ఆమె చైర్ పర్సన్‌ను కోరారు. దీంతో ఆమె స్పందిస్తూ జడ్పీ నిధుల నుంచి అధికంగా నిధులు అందించి గ్రామాల అభివృద్ధికి పాటు పడుతామని పేర్కొన్నారు.

పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌నకు దరఖాస్తు చేసుకోండి

జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత

వికారాబాద్, కలెక్టరేట్ : 2017-18 ఏడాదికి సంబంధించి బీసీ, ఈబీసీ విద్యార్థులకు సంబంధించిన పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను రెన్యువల్ ఆర్డర్ కాపీలను కళాశాల ప్రిన్సిపాల్‌కు కవరింగ్ లెటర్‌తో ఈ నెల 15లోపు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందజేయాలని మంగళవారం జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత తెలిపారు. 2015-16, 2016-17 యుటిలైజేషన్ సర్టిఫికెట్స్ సమర్పించని కళాశాలలు ఈ నెల 15లోపు సమర్పించాల్సిందిగా ఆదేశించారు. సమర్పించని ఎడల సంబంధిత కళాశాల విద్యార్థుల ఎంటీఎఫ్, ఆర్టీఎఫ్ నిధుల విడుదల నిలిపి వేయడం జరుగుతుందని తెలియజేశారు.

సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు సుభిక్షం



కోట్‌పల్లిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ పార్టీ నాయకులు

కోట్‌పల్లి : తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రైతాంగానికి 24గంటల కరంటును అందించి సాగునీటి సమస్యకు చరమగీతం పాడుతానని చెప్పిన విధంగా నూతన ఏడాది సందర్భంగా రైతులకు తీపి కబురును అందించారని మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు లింగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అమర్‌నాథ్‌రావులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ముందుకు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి టీఆర్ఎస్ నాయకులు, రైతులు కలిసి పాలాభిశేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24 గంటల కరంటును అందిస్తున్నారని దీన్ని సద్వినియోగం చేసుకుంటే రైతులకు పాడిపంటలు పండించడంతో పాటు అధిక లాభాలను పొంది రైతులు ఆర్థిక అభివృద్ధిని సాధించడం జరుగుతుందని అన్నారు. రైతులు తమ తమ పొలాల వద్ద ఆటో మేటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించాలని అన్నారు. సీఎం కేసీఆర్ నమ్మకాన్ని రైతులు స్వాగతించాలన్నారు. రైతులు కండ్లల్లో సంతోషం చూడాలన్న సీఎం లక్ష్యాన్ని ముందుకు సాగాలని రైతుల పంటల కోసం 24గంటల కరంటు సరఫరాను చేసే విధంగా చర్యలు తీసుకుని నూతన ఏడాది కానుకగా అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సోమేశ్వర్, మాజీ సర్పంచ్ పెంటారెడ్డి, మండల రైతు సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ మల్లెశం, నాయకులు యాకూబ్, మల్లారెడ్డి, బందెయ్య, ఓగులాపూర్ రాచప్ప, రాములు, ఏసు, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

నవాబుపేట

రైతులు ఒకప్పుడు కండ్లల్లో వత్తులు వేసుకుని విద్యుత్ రాక కోసం గంటల తరబడి వేచిచూసే రోజులు ఉండేవని జడ్పీటీసీ రాంరెడ్డి అన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వం రైతుల క్షేమాన్ని కోరి ఏకంగా 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తోందని చెప్పారు.ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన ఈ నిర్ణయంపై స్పందించిన తరుణంలో మంగళవారం మండల కేంద్రంలో ఎంపీపీ పాండురంగారెడ్డి, టీఆర్ఎస్ నాయకులతో కలిసి ముఖ్య మంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంట్ కష్టాలు ఇంత త్వరగా తీరుతాయని కలలో కూడా ఊహించని రైతులకు ప్రభుత్వం నూతన ఏడాది కానుకగా 24 గంటల విద్యుత్ సరఫరాకు శ్రీకారం చుట్టిందని అన్నారు. రైతులు కూడా సరైన విధంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆటోమెటిక్ స్టాటర్ల అవసరం లేదని ఈ విషయంలో రైతులు స్పందించాలని అన్నారు. ఈ విధానంతో నిరంతరం మోటార్లు నడవటంతో భూగర్భ జలాలు వృథా అవుతాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆటోమెటిక్ స్టాటర్లను స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జంగయ్య, ఎంపీటీసీ పరమేశ్వర, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కందాడ నాగిరెడ్డి, మాజీ అధ్యక్షుడు మదుసూధన్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మాణిక్‌రెడ్డి, గొర్లకాపరుల సంఘం మండల అధ్యక్షుడు వెంకటయ్య, కో ఆప్షన్ సభ్యుడు ఖదీర్, టీఆర్ఎస్ నాయకులు రత్నం, ప్రభాకర్‌రెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల వాడకంపై అవగాహన సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న శాస్త్రవేత్త శ్రీకృష్ణ

చేవెళ్ల, నమస్తే తెలంగాణ: రసాయన ఎరువుల వల్ల కలిగే నష్టాలు,జీవన ఎరువుల ప్రాముఖ్యతపై పట్టు సాధించాలని క్రీడ కృషి వికాస్ యోజన కేంద్రం శాస్త్రవేత్త శ్రీ కృష్ణ అన్నారు. రైతులు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి,సేంద్రీయ ఎరువులు వాడాలని క్రీడ కృషి వికాస్ యోజన కేంద్రం శాస్త్రవేత్త శ్రీ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి తులసీలు సూచించారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని పామెన గ్రామంలో రైతులకు పరంపరాగత్ కృషి వికాస్ యోజన కార్యక్రమంలో భాగంగా రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రసాయన ఎరువుల వల్ల కలిగే నష్టాలు,జీవన ఎరువుల ప్రాముఖ్యతపై పట్టు సాధించాలన్నారు. పచ్చిరొట్ట ఎరువులు,ఫెరమోన్ ట్రాప్స్,పసుపు ఎర, డ్రిప్ ద్వారా ఫర్టిలైజర్ అందజేయడం జరుగుతుందన్నారు. తరతరాలుగా పూర్వం వ్యవసాయ పద్ధతులు పట్టించుకోకూడదన్నారు. పూర్తిగా ఎరువులు తగ్గించి సేంద్రియంపైనే దృష్టి పెట్టాలన్నారు. వివిధ రకాల (సీతాఫలం,వావిలాకు,మునగ,కానుగ,వేప, తులసీ తదితర) ఆకుల కాషాయం, వేపనూనె,ఇతర నూనెల (ఆముదం,కానుగ)వాడకం,పంటల ఎరలు,పసుపు పచ్చని ఎరలు,ఫిరమోన్ ఎరలు,కాంతి ఎరలు,జీవన ఎరువుల వాడకం తదితర విషయాలను రైతులకు సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే విధంగా డ్రిప్ పద్ధతిలో నీరు,యాజమాన్యం,భూసారాన్ని పరిరక్షించడం,పంటల ఆరోగ్యాన్ని కాపాడటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.అంతర పంటలు ఎర పంటలు, బోర్డర్ పంటలు,వానపాముల ద్వారా ఎరువుల తయారీ తదితర వాటి ద్వారా సాగు విధానంలో మార్పులు తీసుకురావాలన్నారు. సమావేశంలో సర్పంచ్ దావల్‌గారి గోపాల్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు యాలాల మహేశ్వర్‌రెడ్డి, పలువురు రైతులు తదితరులున్నారు.

జిల్లా కలెక్టర్‌గా

సయ్యద్ ఒమర్ జలీల్

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ: జిల్లా కలెక్టర్‌గా సయ్యద్ ఒమర్ జలీల్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఒమర్ జలీల్‌ను జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మైనార్టీ సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఒమర్ జలీల్‌ను జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్‌గా నియమితులైన ఒమర్ జలీల్ 1998 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన వారు. ఇటీవలే కలెక్టర్‌గా పనిచేసిన దివ్యను ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేయడంతో ఆమె స్థానంలో జిల్లా కలెక్టర్‌గా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్ రావుకు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించారు. అయితే జిల్లాకు కొత్తగా నియమితులైన ఒమర్ జలీల్ నేడు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

వికారాబాద్

ntnews.com ntvikarabad.com

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

వికారాబాద్ టౌన్ : దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎన్‌పీఆర్డీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఎన్‌పీఆర్డీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పెండ్లుకు రూ.2లక్షలు ఇవ్వాలని కోరారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. దివ్యాంగుల పింఛన్లు పునరుద్ధరించాలన్నారు. దివ్యాంగులకు ఎలాంటి శరతులు లేకుండా ప్రభుత్వం రూ.5లక్షల రుణాలు ఇవ్వాలన్నారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు యాదయ్య, సహాయ కార్యదర్శి సలీం, సభ్యులు ఉన్నారు.

మండలంలో భూ సర్వే పూర్తి

● పూర్తి వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరిచాం ● తహసీల్దార్ చిన్నప్పల నాయుడు



వివరాలు తెలుపుతున్న చిన్నప్పల నాయుడు

వికారాబాద్ టౌన్ : మండల, పట్టణంలో భూ సర్వే పూర్తి అయిందని సర్వేకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చడం జరిగిందని తహసీల్దార్ చిన్నప్పల నాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో, పట్టణంలోని ఆయా వార్డులకు చెందిన భూమి 59.399 ఎకరాల 11 గుంటలు ఉందని, 57.400 ఎకరాల 9 గుంటల భూమికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వే చేయడం జరిగింది. 19.099 ఎకరాల 2 గుంటల భూమికి సంబంధించి తుది దశలో ఉన్నాయన్నారు. ఈ భూమిలో 509 సివిల్, 166 రెవెన్యూ, 885 ఫారెస్టు, 134 ఎకరాల అసైడ్ భూములు పలు కేసుల్లో ఉన్నాయన్నారు. మొత్తం భూమిలో 41.097 ఎకరాల 32 గుంటల పట్టా భూమి రైతులకు ఉన్నదని, అదేవిధంగా 7.449 ఎకరాల 35 గుంటల లావాణి పట్టా పొలం ఉందన్నారు. 1105 ఎకరాల 67 గుంటల భూమి ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ సర్వే సెప్టెంబర్ 15న ప్రారంభమై డిసెంబర్ 31 వరకు పూర్తి అయిందన్నారు. మండలంలో పకడ్బందీగా భూ సర్వే నిర్వహించేందుకు 20 మంది రెవెన్యూ అధికారులు, సిబ్బంది పని చేయడం జరిగిందని తెలిపారు. ఈ భూమికి సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చామని తహసీల్దార్ తెలిపారు.

ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యను అందించాలి

● జిల్లా విద్యాధికారి రేణుకాదేవి
● ఆయా మండలాల్లో క్యాలెండర్ల ఆవిష్కరణ

వికారాబాద్ టౌన్ : విలువలతో కూడిన విద్య విధానానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి అన్నారు. మంగళవారం పట్టణంలోని డీఈవో కార్యాలయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సాంస్కృతి విలువలను పెంపొందిస్తూ విలువలతో కూడిన విద్య విధానానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. జిల్లా తాపస్ అధ్యక్షుడు వెంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఏకీకృత సర్వీస రూల్స్‌ను అమలు చేసి వేసవి సెలవుల్లో పదోన్నతులు, బదిలీలు చేపట్టి విద్యారంగాన్ని కాపాడాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు పర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో తాపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, రాష్ట్ర బాధ్యులు మల్లేశం, వసుంధర, జిల్లా బాధ్యులు మహేంద్ర బహదూర్, సంతోష్, జంగయ్య, ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలి

మోమిన్‌పేట : ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్య రంగాన్ని అభివృద్ధి చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రత్నం ప్రభుత్వాని కోరారు. మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం ఆవరణలో టీఎన్‌యూటీఎఫ్ మండల శాఖ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎంఈవో శంకర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య రంగం అభివృద్ధి చెందాలంటే పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమించాలని అన్నారు. అందుకు మండలంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో టీఎన్‌యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కోట్‌పల్లి : విద్యా హక్కు చట్టం అమలు పర్చాలని టీఎన్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రత్నం అన్నారు. మండల కేంద్రంలో టీఎన్‌యూటీఎఫ్ రూపొందించిన క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకంగా అమలులోకి వచ్చిన విద్యాహక్కు చట్టం ప్రభుత్వాలకు చిత్త శుద్ధి కరువైందన్నారు. విద్యాహక్కు చట్టం సవరించి 3 నుంచి 18 ఏండ్ల విద్యార్థులకు అమలు చేసినట్లైతే 10వ తరగతి తర్వాత బీద బడుగు బలహీన వర్గాల ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తక్షణమే ప్రభు త్వం స్పందించి విద్యార్థుల మేలు కోరి విద్యాహక్కు చట్టం అమలు పర్చాన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రప్ప, సర్పంచ్ నిర్మల, టీఎన్‌యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



వికారాబాద్ టౌన్ :క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న డీఈవో రేణుకాదేవి

పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

నవాబుపేట : ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని ఎంపీపీ పాండురంగారెడ్డి అన్నారు. టీఎన్‌యూటీఎఫ్‌కు సంబంధించిన 2018 క్యాలెండరును మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. అదేవిధంగా అంకిత భావంతో పని చేసినప్పుడే ఆశించిన ఫలితాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి గోపాల్, సర్పంచ్ జంగయ్య, మండల అధ్యక్షుడు రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.



నవాబుపేట : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పాండురంగారెడ్డి



కోట్‌పల్లి : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



మురుగును తొలిగిస్తున్న సిబ్బంది

వికారాబాద్ టౌన్ : పట్టణంలోని 9, 20 వార్డుల్లో మంగళవారం స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు నిత్యం ఆరోగ్యంగా ఉంటారన్నారు. మురుగుకాల్వలో మురుగు నిలువకుండా ప్రజలు తొలిగించుకున్నట్లైతే రోగాలు వచ్చే అవకాశం ఉండదన్నారు. అదేవిధంగా ఇండ్ల ముందు కూడా చెత్త చెదారం ఉండకుండా చూసుకోవాలన్నారు. అనంతరం 9, 20 వార్డుల్లో ఉన్న పరిసరాలను మున్సిపల్ సిబ్బందితో పరిశుభ్రం చేయించి మురుగు కాల్వలో ఉన్న మురుగును తొలిగించారు. కార్యక్రమంలో కౌన్సిలరు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు స్వీట్ల పంపిణీ


నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ కేక్‌ను కట్ చేసి కార్మికులకు స్వీట్ బాక్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కార్మికులు ఉత్సాహంగా పని చేయాలని సూచించారు. కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు.



మున్సిపల్ సిబ్బందికి స్వీట్ బాక్సులు అందజేస్తున్న చైర్మన్ సత్యనారాయణ

విధులపై కార్మికులు అలసత్వం వహించకూడదన్నారు. వికారాబాద్‌ను ఎప్పటికప్పుడు సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత కార్మికులపైనే ఉందన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు



మంగళ వారం నగరంలోని మంత్రి మహేందర్‌రెడ్డి నివాసంలో ఆయనను కలిసి ఎమ్మెల్యే బి.సంజీవరావు, మార్కెట్ చైర్మన్ రామచంద్రారెడ్డి, టీఆర్‌ఎస్ నాయకుడు నరోత్తంరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. – వికారాబాద్ టౌన్



మంగళ వారం వికారాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో డీపీవో మాజిద్ ఆధ్వర్యంలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల యూనియన్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు సురేశ్‌కుమార్, జిల్లా యూనియన్ నాయకులతో పాటు ఆయా మండలాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. – వికారాబాద్ టౌన్

రూపే కార్డులను వినియోగించుకోవాలి

మోమిన్‌పేట : నగదు మార్చకుండా ఆర్థిక అవసరాలను తీర్చుకోవడంలో రూపే కార్డు ఎంతోగానూ ఉపయోగకరంగా ఉంటుందని పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు సుభాష్‌గౌడ్ అన్నారు. మంగళవారం మోమిన్‌పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో డిజిటల్ కార్యక్రమం ఆధ్వర్యంలో రూపే కార్డు వినియోగంపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఖాతదారుడు విధిగా రూపే కార్డును సద్వినియోగం చేసుకోవాలని, దీని వల్ల ఆర్థిక అవసరాలు తీర్చుకోవడానికి ఎంతోగానూ ఉంటుందన్నారు. ప్రతి రైతు ఈ కార్డులను ఉపయోగించాలనే ఉద్దేశంతో బ్యాంకులో ఖాత ఉన్న రైతు ఇంటికి నేరుగా కార్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్డు ఉండడం వల్ల ఎప్పుడైనా ఎక్కడైనా నగదు రహిత లావదేవీలు సులువుగా నిర్వహించుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ బ్యాంకులో ఖాత కలిగి ఉండాలని, లేని వారు వెంటనే ఖాతలు తెరుచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ అసిస్టెంట్ మేనేజర్ శిరీష, సీఈవో శేఖర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



డిజిటల్ సదస్సులో మాట్లాడుతున్న పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు సుభాష్‌గౌడ్

Find the value of 13_{c_r}?



For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

10th Class MATHS SPECIAL

K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214



BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots \dots\dots nc_r x^{x-2}\cdot a^2 + \cdots.+n_{c_n a^2}$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2}$ ....x_{c_n} are called binomial coefficients and these are simply denoted by c_0, c_1, c_2 ....c_n

→ $T_{r+1} = n_{c_r}\, x^{n-r}\, a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \dots\dots + (-1)^r x^r + \dots\dots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \dots\dots\dots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \dots\dots + (-1)^r (r+1)x^r \dots\dots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \dots.(r+1)x^2 + \dots\dots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)\frac{p}{q} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\dots\dots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots\infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \dots\frac{(-1)^r p(p-q)}{r!}\dots\dots\frac{(p-(r-1)q)}{r1}\left(\frac{x}{q}\right)^r \dots\dots\infty$

(iii) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots.\infty$

(iv) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots. + \frac{p(p+q)\dots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots\infty$

2 Marks

1) If 22 $_{cr}$ is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13 $_{cr}$

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $^n C_{\frac{n}{2}}$]

i.e., 22 c = 22_{cr}

$\frac{22^{11}}{2_1}$

22 c_{11} = 22 $_{cr}$

$[n_{c_r} = n_{c_s}\ then\ [r = s]]$ $\boxed{11 = r}$

∴ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times 12^6}{2_1\times 1} = 78$

Value of $13_{c_{11}} = 78$

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4\times 9 = 36$

∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)\frac{-2}{3}$ is valid

Sol: - Given $(2+3x)\frac{-2}{3} = 2\frac{-2}{3}\left[1 + \frac{3n}{2}\right]^{\frac{-3}{2}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

$\therefore \left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

∴ For $x \in \left(-\frac{2}{3}, \frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{l_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-2}}a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_9 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \dots. + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_9 + C_1x + C_2x^2 + \dots. + C_nx^n$

Put $x = 2$

$(1+2)^n = C_0 + C_12 + C_22^2 + \dots\dots\dots + C_n2^n$

$\therefore C_0 + 2C_1 + 4C_2 + \dots\dots. + 2nC_n = 3^n$



7) If $(1 + x + x2)^n = a_0 + a_1x + a_2x^2 + \dots.. + a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots.. + a_{2n}$

Sol: Let $(1+x+x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \dots.. + a_{2n}x^{2n}$ .... (1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \dots.. + a_{2n\to}\dots\dots\dots..(2)$

Put $x = -1$ in equation (1) we get

$1 = a_u - a_1 - a_3 + \dots.. + a_{2n}\dots\dots\dots(3)$

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots. + a_{2n})$

$\therefore a_0 + a_2 + \cdots. + a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when $2\cdot^{2013}$ is divided by 17

Sol: $2^{2013} = (2^A)^{503}\cdot 2$

$= (17-1)^n\cdot 2$ where n = 503

$= ({}^n C_0\, 17^n - {}^n C_1\, 17^{n-1} + {}^n C_2\, 17^{n-2} \dots\dots + {}^n C_{n-1}\, 17 - 1)\,.\,2$

$= 2\,[{}^n C_0\, 17^n - {}^n C_1\, 17^{n-1} + {}^n C_2\, 17^{n-2} - \dots\dots. + {}^n C_{n-1}{}^{17}) - 2$

$= 17\,[2({}^n C_0\cdot 17^{n-1} - {}^n C_1\, 17^{n-2}\dots.. + {}^n C_{n-1}\, 17)] - 2$

= 17q -2 where q is integer

= 17q - 17 + 17 -2 = 17 (q - 1) +15

∴ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{Cr} Now the coefficient of $(2r+4)^{th}$ term 21 C_{2r} + 3.Now the coefficient of $(3r+4)^{th}$ term 21 C_{3r} +3 given coefficient are casual

→ $^{21}C_{22} = 21\,C_{3r} + 3$

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 ∴ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \dots\dots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \dots\dots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^5} + \dots\dots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots. \dots\dots\dots\infty$

R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \to x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots(1+x)\frac{-P}{q}$

$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1\ \frac{-2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$

Adding 1 on both sides

$\to 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

$\to 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

$\to 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \to x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-P}{q}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1 - \frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

$\to (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \to 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\to x^2 + 2x = \frac{5}{3} - 1 \to x^2 + 2x = \frac{2}{3}$

$\to 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\to x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-D}{q}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r \cdot a_2 = {}^nC_r \cdot a_3 = {}^nC_{r+1} \cdot a_4 = C_{r+2}$

LHS $= \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

R.H.S $= \frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nc_r+1}{{}^nc_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2^{nd} and 4^{th} terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is $T_{r+1} = {}^nC_r\, a^{n-r} x^x$

2^{nd} term = $T_2 = T_{1+1} = {}^nC_1\, a^{(n-1)} x^x = 240$ ....(1)

3^{rd} term = $T_3 = T_{2+1} = {}^nC_2\,(a)^{n-2}(x)^2 = 720$ ....(2)

4^{th} term = $T_4 = T_{3-1} = {}^nC_3\,(a)^{n-3}(x)^3 = 1080$ ....(3)

Now $\frac{(ii)}{(i)} \to \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\to \frac{n-1}{2} \times a^{-1} \times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

$\to \frac{x}{a} = \frac{6}{n-1} \dots.(iv).\ \frac{{}^nc_r}{{}^nc_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{n_{c_3}a^{n-3}}{n_{c_2}a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3} \times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right] \times \left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)} \dots\dots.(v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{s}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

$From\ (iv)\frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2} \dots(vi)$

Substitute x values in equally (i)

$S_{C_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

$\therefore a = 2$

Substitute $a = 2$ in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of r^{th}, $(r+1)^{th}$ and $(r+2)^{rd}$ term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\underset{r=1}{\overset{n}{\epsilon}} r^3\left(\frac{n_{c_r}}{n_{c_{r-1}}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2 + \frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax = \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers

17. సర్కారియా కమిషన్
- కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ర్టాల మధ్య సంబంధాల పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం
- 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ర్టాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్రాష్ట్ర మండలి
- నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ర్టాల మధ్య సమన్వాయం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.

20. నీతి ఆయోగం
- ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూలన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.


For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?

2 మార్కుల ప్రశ్నలు-జవాబులు

ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా



కేంద్రప్రభుత్వం

1. ప్రధాన మంత్రి నియామకం
- లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
- కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
  1) క్యాబినెట్ మంత్రులు
  2) డిప్యూటీ మంత్రులు
  3) స్టేట్ మంత్రులు

3. మంత్రిమండలి అర్హతలు
- మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..
  1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
  2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. సమష్టి బాధ్యత అంటే ఏమిటి?
- పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమైనదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాంగం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. కోరం అంటే?
- సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. సమావేశాలు
- పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.
  1) ఫిబ్రవరి-మార్చి - బడ్జెట్ సమావేశాలు
  2) నవంబర్-డిసెంబర్ - శీతాకాల సమావేశాలు
  3) జూలై-ఆగస్టు - వర్షాకాల సమావేశాలు

7. స్పీకర్
- స్పీకర్ పదవిని.. బ్రిటీష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93-97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. రాజ్యసభ నిర్మాణం
- నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజేస్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. లోక్‌సభ నిర్మాణం
- ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్దరిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. లోక్‌సభ సభ్యుల అర్హతలు
- లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
  3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.



  2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?
- సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పని చేసి ఉండాలి. లేదా
  3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
  4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. కోర్ట్ ఆఫ్ రికార్డ్
- దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచేస్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబడతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

INTER SPECIAL
Sr. CIVICS

14. న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?
- న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టివేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు
- హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పని చేసి ఉండాలి.
  3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?
  1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
  2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
  3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్తాలు, రికార్డులను పరిశీలించడం

17. హైకోర్టు
- రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమైనది. 214-231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. గవర్నర్ నియామకం గురించి రాయండి?
- రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సలహాను పాటిస్తారు.

2. గవర్నర్ విచక్షణాధికారాలు?
  1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
  2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
  3) శాసనసభను రద్దుచేయడం
  4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ
- రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
  1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
  2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. గవర్నర్ శాసనసభ్యా అధికారాలు ఏవేనా రెండు రాయండి.
  1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయిదా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
  2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామినేట్ చేస్తాడు.

5. ముఖ్యమంత్రి
- రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
  1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
  3) రాష్ట్రమంత్రులు

7. విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?
- విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ర్టానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్ఠంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?
- విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
  3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
  4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. శాసనసభ స్పీకర్
- శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. శాసనమండలి/విధాన పరిషత్తు
- విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ర్టాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్రప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
  2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?
  1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
  2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
  3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
  4) 1/12వ వంతు పట్టభద్రులు
  5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?
- జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి. ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతితపాలా మొదలైనవి.

14. రాష్ట్ర జాబితా
- ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధికారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
  ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. ఉమ్మడి జాబితా
- ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
  ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. అవశిష్ట అంశాలు
- అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
  ఉదా: అంతరిక్ష యానం.

సాగునీటి కోసం అక్కంపల్లి రైతుల ఆందోళన

- ఇరిగేషన్ కార్యాలయం ఎదుట వంటా వార్పు
- పురుగుల ముందు డబ్బాతో ధర్నాలో కూర్చున్న ఓ రైతు
- రైతుల నిరసనకు మద్దతు తెలిపిన బీజేపీ నేతలు



పురుగుల మందు డబ్బాతో ధర్నా చేస్తున్న రైతు

తాండూరు టౌన్: తెలంగాణ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి 24 గంటల కరెంటుతో పాటు సాగునీటికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుంటే సంబంధిత అధికారులు మాత్రం రైతుల గోసను పట్టించుకోవడం లేదంటూ యాలాల మండలం అక్కపల్లి గ్రామ ప్రజలు మంగళవారం తాండూరు ఇరిగేషన్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు.

ఈ సందర్భంగా అక్కంపల్లి రైతులు వెంకటయ్య, మల్లప్ప, కుశలయ్య, చెన్నప్ప, మొగులమ్మ, సత్యమ్మ, లక్ష్మి, అన్నపూర్ణ మాట్లాడుతూ గత కొంత కాలంగా జుంటుపల్లి ప్రాజెక్టులోని నీరు 100 మంది రైతులకు 150 ఎకరాల విస్తీర్ణంలోని పంటపొలాలకు సాగు నీరు రావడం లేదన్నారు. దీంతో కళ్ల ముందే తమ పంటపొలాలు ఎండిపోతుంటే ఏడుపొస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు సంబంధిత సాగు నీటి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. సాగునీటి కార్యాలయంకు వచ్చిన ప్రతి సారి రేపొస్తం, ఎళ్లుండొస్తమని ఏదో ఒకటి చెప్పి పంపిస్తున్నారు తప్ప తమ ఇబ్బందులను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు.

వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న తమకు పంట పొలాల్లోకి నీరు రాకపోవడంతో పంటలు పండక ఇబ్బందులు తప్పడం లేదన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న మేము మందు తాగి చనిపోవడానకి సిద్ధమై పురుగుల మందుతో ధర్నా చేపట్టినట్లు తెలిపారు.



సాగు నీటి కార్యాలయం ఎదుట రైతుల వంటా వార్పు

రైతులకు న్యాయం చేయాలి...

జుంటుపల్లి ప్రాజెక్టులోని నీరు రైతుల పొలాలకు వెళ్లే విధంగా సంబంధిత నేతలు, అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. ఇరిగేషన్ కార్యాలయం ముందు చేపట్టిన అక్కంపల్లి రైతుల ధర్నాకు మద్దతు తెలిపిన బీజేపీ జిల్లా కార్యదర్శి యు.రమేశ్‌కుమార్, తాండూరు నియోజకవర్గం కన్వీనర్ పూజారి పాండు, పట్టణ అధ్యక్షుడు భద్రేశ్వర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి కృషి చేస్తుంటే కింది స్థాయి నేతలు, అధికారులు రైతుల గోసను పట్టించుకోకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. మిషన్ కాకతీయ కింద ప్రాజెక్టు పనుల కోసం రూ. 2.50 కోట్లు వచ్చినా కాంట్రాక్టర్ మధ్యలోనే పనులను నిలిపివేయడంతో 100 మంది రైతుల పొలాలకు ప్రాజెక్టులోని నీరు వెళ్లకపోవడంతో వ్యవసాయంపైనే ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్కంపల్లి రైతుల సమస్యను పరిష్కరించకుంటే బీజేపీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా పెద్ద ఎత్తున ఆందోళన, ధర్నా కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో అక్కంపల్లి గ్రామ రైతులు, బీజేపీ కార్యకర్తలు ఉన్నారు.

మంత్రికి న్యూ ఇయర్ విషెస్ తెలిపిన రాందాస్



మంత్రికి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలుపుతున్న రాందాస్

తాండూరు రూరల్ : తాండూరు మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జి. రాందాస్ మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఆయనతోపాటు తాండూరు పట్టణానికి చెందిన రాములు ఉన్నారు.

టెన్త్‌లో మెరుగైన ఫలితాలకు కృషి చేయాలి

మండల విద్యాధికారి వెంకటయ్యగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

తాండూరు రూరల్: టెన్త్‌లో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తాండూరు మండల విద్యాధికారి వెంకటయ్యగౌడ్ సూచించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలోని ఠాగూర్ హాల్‌లో పాఠశాలల హెచ్‌ఎంల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టెన్త్‌లో మంచి ఫలితాలు సాధించామని, ఈ సారి కూడా గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధించేలా సమిష్టిగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయని, ఇంకా వారికి ఎలాంటి బోధన చేయాలనే అంశాలపై దృష్టి సారించి, చదువులో వెనకబడ్డ వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మధ్యాహ్న భోజనంలో అలసత్వం వహించరాదని, నాణ్యమైన భోజనం అందించేందుకు నిర్వాహకులు, ఉపాధ్యాయులందరూ కృషి చేయాలన్నారు. మధ్యాహ్న భోజన బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నామని తెలిపారు. వారం రోజుల్లో ఎస్ఎంసీ చైర్మన్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రతీ విద్యార్థికి, చదవడం,రాయడం ఖచ్చితంగా వచ్చేలా చూడాలన్నారు. సమావేశంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి నిరంతర కరెంటు సరఫరా కేసీఆర్ ఘనతే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

యాలాల: వ్యవసాయ రంగానికి నిరంతర కరెంటు సరఫరా కేసీఆర్ దేనని యాలాల ఎంపీపీ సాయన్న గౌడ్ అన్నారు. మంగళవారం యాలాల మండల పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చేపట్టిన పనుల వల్ల అశేష ప్రజానీకం సంతోషాలను వ్యక్తం చేస్తున్నారని అన్నారు. చేపట్టిన ప్రతి పని శాశ్వతమైనదేనని అన్నారు. ఇప్పుడు కరెంటు ఇచ్చారు. మరి కొద్ది రోజులలో ఇంటింటికీ తాగునీరు అందించనున్నట్లు పేర్కొన్నారు. భూ ప్రక్షాళన,మిషన్ కాకతీయతో పాటు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు.అనంతరం టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌తో కలిసి ఈ నెల 4వ తేదీన తాండూర్‌లోని మంతటి పాండయ్య ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి మహేందర్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ పురుషోత్తమరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనంతయ్య, మండల రైతు సమితి కన్వీనర్ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలి




పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, తదితరులు

యాలాల: పీఆర్టీయూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంపీపీ సాయన్న గౌడ్ అన్నారు. మంగళవారం యాలాల మండల వనరుల కేంద్రములో పిఆర్టీయూ (కాలమానము) క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. మనుషుల నిత్యజీవితంలో క్యాలెండర్ ప్రముఖ స్థానాన్ని సంపాదించుకున్నదని అన్నారు. కాలమానము ప్రకారం మనుషులు నడుచుకోవాలి కాని మనుషుల గమనము ప్రకారం కాలమానం జరుగదని అన్నారు.ఉపాధ్యాయుల సంఘాలలో అతిపెద్ద సంఘం పిఆర్టీయూ అని, 5 ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్నదన్నారు. పిఆర్టీయూ ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకం కావాలని, సమయపాలన ఖచ్చితంగా పాటిస్తారని అన్నారు.

సమావేశంలో జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వచ్చే 7వ తేదీన సీపీఎస్ రద్దు కోసం చేపట్టిన ధర్మ దీక్షకు విశేషంగా తరలి రావాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాడిన ఏకైక సంఘం పిఆర్టీయూ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పురుషోత్తమ రావు, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్, మండల రైతు సమితి కన్వీనర్ సురేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనంతయ్య, మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి, పిఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రాం రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి , రాష్ట్ర బాధ్యులు ఎల్లప్ప, మనోహర్, నర్సిరెడ్డి, రాధాబాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మ్యార్ తండాలో తాగునీటి ఎద్దడి



పనిచేయని చేతిపంపు



నీటికోసం ఎదురుచూస్తున్న గిరిజనులు

పెద్దేముల్: మండలంలోని ఆత్మ్యార్ పంచాయతీకి అనుబంధ గ్రామం ఆత్మ్యార్ తండాలో కొన్ని రోజులుగా తాగునీటి ఎద్దడి నెలకొన్నది. సమస్యను గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఏమాత్రం పట్టించుకోవడంలేదని తండావాసులు ఆరోపిస్తున్నారు. తండా చివరన ఉన్న చేతిపంపు ఎండిపోయింది. ప్రస్తుతం గ్రామంలోని హనుమాన్ మందిరం సమీపాన ఉన్న బోరు మోటారు పైనే తండావాసులు ఆధారపడి తమ దాహార్తిని తీర్చుకుంటున్నారు. ఈ బోరులో తండాకు సరిపడా నీరు లేకపోవడంతో రెండు రోజులకోసారి నీటి సరఫరా చేస్తున్నారు. వేసవికాలం వచ్చిందంటే గిరిజనుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంటుంది. అధికారులు సమస్యను గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీపీ, జడ్పీటీసీ



టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

తాండూరు రూరల్ : టీఎస్ యూటీఎఫ్ తాండూరు మండల శాఖ నూతన సంవత్సర (2018) క్యాలెండర్‌ను ఎంపీపీ కోస్గి లక్ష్మమ్మ, జడ్పీటీసీ సభ్యుడు రవీందర్‌గౌడ్‌లు ఎంపీపీ కార్యాలయం ముందు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు ముందుంటామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్యగౌడ్, మండల టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షులు నారాయణగౌడ్, జిల్లా నాయకులు శ్రీనివాస్, రాంచందర్, రాఘవ రెడ్డి , మొగులప్ప, నాగప్ప, వెంకటప్ప, బి.నర్సింహులు పలువురు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

వేరుశనగ రైతుల వెతలు

- ✦ పగలు కొనెంగలు, రాత్రి అడవి పందులు
- ✦ కంటికి నిద్ర లేకుండా పంటను కాపాడుకుంటున్న రైతులు
- ✦ పంటను సాగు చేసేకంటే పస్తులున్నా మేలంటున్న రైతులు

బషీరాబాద్: వేరుశనగ పంటను సాగు చేసిన రైతులు పంటను కాపాడుకునేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి పగులు పొలం వద్దనే మకాం వేసి పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ఒక్క క్షణం కునుకుతీస్తే ఏమవుతుందోనని భయంతో నిద్రపోకుండా పంటను కాపాడుతున్నారు. రూ. వేలు పెట్టి వేరుశనగ పంటను సాగు చేస్తే అడవిపందులు, కొనెంగలు పంటపై పడి నాశనం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగలు కోనెంగుల గుంపు పంటపై పడి నాశనం చేస్తుంటే రాత్రి అడవి పందులు పొలంపై పడి ఇష్టం వచ్చినట్లు పంటను తినేస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు. దీంతో రైతులు ఏమి చేయాలో తోచక పొలం వద్దనే తిష్టవేసి పంటను కాపాడుకుంటున్నారు. పంటను సాగు చేసేకంటే పస్తులుండటమే మేలు అంటున్నారు అన్నదాతలు. మండలంలో వేరుశనగ పంటను 238 హెక్టార్లలో రైతులు సాగు చేసినట్లు వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. దాదాపు 400 మంది దాక రైతులు ఉంటారని అధికారులు తెలిపారు. దామర్‌చెడ్, అల్లాపూర్, కొత్లాపూర్, మంతన్‌గౌడ్, కాశీంపూర్, బాద్లాపూర్, కుప్పన్‌కోట్, కాశీంపూర్‌తాండ, గంగ్వార్, ఇస్మాయిల్‌పూర్ గ్రామాల్లో వేరుశనగ పంటను ఎక్కువగా సాగు చేస్తుంటారు. మిగతా గ్రామాల్లో 5 నుంచి పది ఎకరాల వరకు వేరుశనగను సాగు చేస్తారు. ఈ సంవత్సరం పత్తి సాగు ఎక్కువగా చేయడంతో వేరుశనగ విస్తీర్ణం తగ్గిందని వ్యవసాయాధికారులు అంటున్నారు. వేరుశనగ పంట సాగు చేసిన అన్ని గ్రామాల్లో అడవి పందులు, కొనెంగలు బెడద ఉంటుంది. దీంతో రైతులు రాత్రి, పగలు తేడా లేక పొలం వద్దనే ఉండి పంటను కాపాడుకోవాల్సి వస్తున్నది.

రైతులను యూనిట్‌గా చేసి సోలార్ పినిసింగ్ చేయాలి:

ప్రక్క, ప్రక్కన ఉన్న ఐదారు మంది రైతులను కలిపి యూనిట్‌గా చేసి సబ్సిడీపై సోలార్ పినిసింగ్ చేయాలని దామర్‌చెడ్ గ్రామానికి చెందిన రైతు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం వేరుశనగ పంటను సాగు చేసే అతడు అడవి పందుల భారిన పడిన



పొలంలో కూర్చొని పంటను నాశనం చేస్తున్న కొనెంగలు

సంఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు. రాత్రి సమయంలో పొలం వద్దకు వెళుతుంటే ఎక్కడి నుంచి అడవి పందులు వస్తాయో తెలియని పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు. మా గ్రామంలో ఎక్కువగా ఎర్ర నెలలు ఉండటంతో వేరుశనగ, వరి పంటనే సాగు చేస్తామన్నారు. కావున ప్రభుత్వం సబ్సిడీపై సోలార్ పినిసింగ్ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరారు.

ఒక్కరు ఉంటే కష్టమే: సంజీవ్

వేరుశనగ పొలం వద్ద ఒక్కరూ ఉంటే కొనేంగలు భయపెట్టిస్తాయని, వాటిని ఏమైనా అంటే పైకి వస్తాయని కొర్విచెడ్ గ్రామానికి చెందిన రైతు సంజీవ్ పేర్కొన్నారు. కొనేంగులు గుంపు వచ్చిందంటే చాలు డబ్బాలు, టపాకులతో వాటిని తరుముతామని చెప్పారు. ఇది ఒక్కరితో అయ్యే పని కాదని తోడు మరొకరు ఉండాల్సిందేనని చెప్పారు.

అంతారంలో 120 ఏళ్ల వృద్ధురాలు మృతి



అంతారంలో మృతి చెందిన శతాధిక వృద్దురాలు మాదారం అంతమ్మ

ధారూరు : వికారాబాద్ జిల్లా, ధారూరు మండలంలోని అంతారం గ్రామానికి చెందిన శతాధికకురు వృద్ధురాలు మాదారం అంతమ్మ(120) సోమవారం అర్ధరాత్రి మృతి చెందారు. మృతురాలు గత పక్షం రోజుల వరకు తన పనులను తానే చేసుకునేదని కుటుంబీకులు తెలిపారు. గత ఏడాది వరకు జొన్న రొట్టెను సైతం తినేదని, గత 10రోజుల నుంచి ఆమె ఆరోగ్యం తీవ్రంగా క్షీణించి మృతి చెందిందని తెలిపారు. ఆమె మృతి చెందేవరకు దవాఖానకు వెళ్లనేలేదని, అప్పుడప్పుడు అస్వస్థతకు గురైనా దవాఖానకు మాత్రం వెళ్లేది కాదని తెలిపారు. కుటుంబీకులు ఆమెను దవాఖానకు తీసుకెళ్లడానికి పలుమార్లు ప్రయత్నించినా ఆమె వెళ్ల లేదని గ్రామస్తులు తెలిపారు. పరిసర గ్రామాల ప్రజలు సైతం కురువృద్ధురాలి మరణ వార్త విని అంతారం గ్రామానికి వెళ్లి ఆమెను చివరిసారిగా చూసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. 120 సంవత్సరాలు బతికిన వృద్ధులను చూడలేదని, మృతురాలు అంతమ్మను మాత్రమే చూశామని గ్రామస్తులు తెలిపారు.

టైర్ పగిలి కారు బోల్తా



బోల్తాపడిన కారు

వికారాబాద్ రూరల్: అతి వేగంతో వస్తూ టైరు పగిలి కారు బోల్తాపడిన సంఘటన వికారాబాద్ పట్టణంలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌నుండి 8 మంది యువకులు రెండు కార్లలో వికారాబాద్‌లోని అనంతగిరిలో ఉన్న శ్రీ అనంతపద్మనాభ స్వామిని దర్శించుకుని, ఇక్కడి అనంతగిరి అందాలను వీక్షించేందుకు వస్తున్నారు. దీంతో వికారాబాద్ శివారెడ్డిపేట వద్ద ఉన్న ఆర్టీవో కార్యాలయం వద్దకు రాగానే కారు ముందు టైరు పగిలింది. దీంతో కారు అక్కడిక్కడే మూడు పల్టీలు కొట్టింది. కాని మూడు పల్టీలు కొట్టినా కూడా ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగలేదు. ముందుకు కారు బోల్తాపడగానే వెనుక వస్తున్న కారులోని యువకులు కారును నిలిపి కారులో ఉన్నవారిని బయటకు లాగారు. కారు పూర్తిగా ధ్వంసమైంది. యువకులు స్వామివారిని దర్శించుకోకుండానే నగరానికి తిరుగు పయనమయ్యారు. వివరాలడిగినా యువకులు మీడియాకు చెప్పడానికి బయపడినారు. పోలీసులకు ఎలాంటి సమాచారం అందలేదు.

టీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

బషీరాబాద్: రేపు తాండూరులో జరిగే నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి మండల కార్యకర్తలు పాల్గొనాలని టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11 గంటలకు మంతటి పాండయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే సమావేశానికి రవాణ శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు. బషీరాబాద్ ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎం పీపీ, పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్లు, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్ డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు, గ్రామ కమిటీ కో-ఆర్డినేటర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు మండల పార్టీ కా ర్యవర్గం, అనుబంధ కార్యవర్గం, గ్రామ పార్టీ అ ధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గము, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

టీఎస్ పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



పీఆర్టీయూ నూతన క్యాలెండర్ అవిష్కరణ

తాండూరు రూరల్: తాండూరు మండల పరిషత్ కార్యాలయం ముందు టీఎస్ పీఆర్టీయూ నూత న క్యాలెండర్‌ను ఎంపీపీ కోస్గి లక్ష్మమ్మ, జడ్పీటీసీ సభ్యుడు రవీందర్ గౌడ్, ఎంపీడీవో జగన్మోహన్ రావు, ఎంఈవో వెంకటయ్య గౌడ్‌లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల మేలు కోసం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డితో చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు. విధి నిర్వహణలో ఖచ్చితంగా ఉంటూ, భావిభారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యత మండలంలోని ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పీఆర్టీయూ అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, కార్యదర్శి మొగులప్ప, మండల ఉపాధ్యాయులు మృత్యుంజస్వామి, కిష్టప్ప, నర్సిరెడ్డి, శశిధర్, నాగప్ప, శ్రీనివాస్, శంకర్, రమేష్, మనోహార్,మహాలక్ష్మి, జయశ్రీ, విజయలక్ష్మి తదితరులున్నారు.

సావిత్రిబాయి జయంతిని ఘనంగా జరుపుకోవాలి

బషీరాబాద్: మహిళలకు గుర్తింపు తెచ్చిన సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేయ సంఘం విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నూర్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 3వ తేదీన(నేడు) సావిత్రిబాయి జయంతిని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఆమెకు తగిన గుర్తింపునిస్తున్నదన్నారు. పూణెలో బాలికల కొరకు మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించి, నాలుగు సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించిన ఘనత ఆమెదేనన్నారు. అప్పట్లోనూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పెట్టించినట్లు తెలిపారు. తొమ్మిది ఏండ్ల వయసులో 12 ఏండ్ల జోతిరావు పూలేను పెండ్లి చేసుకోవడం జరిగిందన్నారు. ఇంతటి చరిత్ర ఉన్న ఆమె 186వ జయంతిని అందరూ ఘనంగా జరుపుకోవాలని కోరారు.

రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలి

వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీకృష్ణ, విద్యాసాగర్



షాబాద్ మండలం పోలారంలో రైతు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త విద్యాసాగర్

షాబాద్ : రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీ కృష్ణ, విద్యాసాగర్ అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని పోలారం గ్రామంలో మండల వ్యవసాయాధికారిణి సంయుక్తతో కలిసి రైతులకు పంటల సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతులు పంటలకు రసాయన ఎరువులు వాడడం వల్ల అనేక నష్టాలు వస్తున్నాయని చెప్పారు. జీవన ఎరువులు వాడకం, పచ్చిరొట్ట ఎరువుల వాడకం వల్ల అనేక లాభాలున్నాయని తెలిపారు. వానపాముల ద్వారా ఎరువుల తయారీ విధానం, డ్రిప్ ద్వారా పంటలకు ఫర్టిలైజర్ అందించడం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు వివరించారు. రైతులు సేంద్రియ వ్యవసాయానికి అలవాటు చేసుకుని తక్కువ పెట్టుబడితో ఆరోగ్యవంతమైన పంటలు పండించవచ్చని చెప్పారు. దీంతో భూసారాన్ని కూడా కాపాడుకుని ఎక్కువ దిగుబడులు పొందవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాచన్‌పల్లి సర్పంచ్ మహేందర్‌రెడ్డి, ఏఈఓ రాఘవేందర్, బల్వంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, అంజిరెడ్డి తదితరులున్నారు.

ఉరేసుకుని వృద్ధుడి ఆత్మహత్య



చెట్టుకు ఉరేసుకున్న వ్యక్తి

తాండూరు రూరల్: చెట్టుకు ఉరేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కరణ్‌కోట పోలీసుస్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం... తాండూరు మండలం కోటబాసుపల్లి గ్రామానికి చెందిన వడ్డె వెంకటయ్య (60), జినుగుర్తి గ్రామ సమీపంలోని గుండ్ల వాగులో సాన్నం చేశాడు. గత కొంత కాలంగా అనారోగ్యం (అర్శమొలల)తో బాధపడుతున్నాడు. ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో జీవితంపై విరక్తి చెంది అక్కడే ఓ చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని కొడుకు సంగప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురికి జరిమానా

వికారాబాద్ టౌన్ : వికారాబాద్ పట్టణంలో మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ నిర్వహించి ముగ్గురికి జరిమానా విధించినట్లు వికారాబాద్ సీఐ మాగంటి వెంకట్‌రామయ్య తెలిపారు. ఈ తనిఖీల్లో పట్టుబడిన పత్లావత్ వినోద్, బల్వంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలకు ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు. కేసులు నమోదు చేసి వికారాబాద్ కోర్టులో హాజరు పరుచగా న్యాయమూర్తి ఈ ముగ్గురికీ ఒక్కరోజు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. మద్యం సేవించి ఎవరు పట్టుబడినా వదిలే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు. పట్టుబడిన వారు ఎంతటి వారైనా జరిమాన విధించి కేసులు పెట్టక తప్పదన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పించే ఎలాంటి పనులనైనా సహించేది లేదన్నారు.


పట్టణంలోని ఓ ఫిట్‌నెస్ సెంటర్‌లో జిమ్ చేస్తున్న యువకుడు

కసరత్తుతో ఆరోగ్యమస్తు

-జిమ్‌లను ఆశ్రయిస్తున్న యువత -వ్యాయామం అవసరం అంటున్న నిపుణులు -త్వరలో వికారాబాద్‌లో బాడీబిల్డర్ పోటీలు

వికారాబాద్ టౌన్ : ప్రస్తుత సమాజంలో ప్రజలు తీసుకుంటున్న ఆహారంలో నిజమైన విటమిన్‌లు లభించడం లేదు. దీంతో అధిక బరువు పెరగడంతో పాటు అనారోగ్యాలకు గురవుతున్నారు. అందుకే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే తప్పనిసరిగా వ్యాయామం చేయాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. వాకింగ్, జాగింగ్, రన్నింగ్, కరాటే తదితర వాటిని చేయడం మంచిదంటున్నారు. ఈ క్రమంలోనే ఆరోగ్యంతో పాటు మంచి శరీర సౌష్టవం కోసం యువత జిమ్‌లను ఆశ్రయిస్తున్నారు. ప్రతిరోజు యువకులు ఉదయం సాయంత్రం వేళల్లో శారీరక కసరత్తులు చేస్తున్నారు. పట్టణంలో ఉన్న జిమ్‌లకు సమీప గ్రామాల నుంచి యువకులు వస్తున్నారు. చాలామంది శరీరాన్ని దృఢంగా చేసుకుని, కృషి చేసి పలు రకాల పోలీస్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని జిమ్ మాస్టర్ సద్దామ్ అంటున్నారు. నిత్యం వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ఉత్సాహంగా కూడా ఉంటారంటున్నారు.

వ్యాధులు దూరం...

ప్రస్తుతం చిన్నతనంలోనే ఊబకాయం, ఒబెసిటీ వ్యాధులు వస్తున్నాయి. స్థూలకాయంతో అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. వ్యాయామం చేయడం వల్ల హైబీపీ, హైకొలెస్ట్రాల్, టైప్ 2 డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధులు, నరాల బలహీనత, ఇతర శారీరక సమస్యలను నివారించవచ్చు. షుగర్, థైరాయిడ్, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు ప్రతిరోజు వ్యాయామం చేయడం మంచిది.



ట్రెయినర్ పర్యవేక్షణలో చేయాలి..

జిమ్‌లో ప్రతి రోజు వ్యాయామం చేసేప్పుడు ఫిట్‌నెస్ ట్రెయినర్ పర్యవేక్షణ తప్పనిసరి. అతడి సలహాతోనే చేయడం మంచిది. మాస్టర్ అందుబాటులో లేకుండా వ్యాయామం చేస్తే శరీరంలో నరాలు పట్టేసే అవకాశం ఉంటుంది. వ్యాయామం తాత్కాలికంగా కాకుండా నిత్య దినచర్యగా మార్చుకోవాలి.

పోలీస్ పరీక్షలు రాసేవారికి తప్పనిసరి..

-మాగంటి వెంకటరామయ్య, వికారాబాద్ సీఐ



ఎస్ఐ, కానిస్టేబుల్, డిఫెన్స్, ఆర్మీ వంటి ఉద్యోగాలలో చేరాలనుకునేవారు పోటీ పరీక్షలతో పాటు శరీర దారుఢ్యం కోసం వ్యాయామం తప్పనిసరిగా చేయాలి. ఉదయాన్నే వాకింగ్, జాగింగ్‌తో పాటు జిమ్‌సెంటర్‌లో వ్యాయామం చేయడం మంచిది. పలు రకాల వ్యాయామాలు చేయడం వల్ల మేధాశక్తి పెరుగడంతో పాటు నిత్యం ఉత్సాహంగా ఉంటారు. ఉదయం సాయంత్రం వేళల్లో తమకు నచ్చిన వ్యాయామాలు చేయడం మంచిది. నిత్యం చేయడం వల్ల దాదాపు 40 రకాల రోగాలు దరిచేరకుండా ఉంటాయి.

వ్యాయామం సంపూర్ణ ఆరోగ్యాన్నిస్తుంది..

-ఫిట్‌నెస్ మాస్టర్ సద్దామ్



ప్రస్తుతం సమాజంలో మనం తీసుకుంటున్న ఆహారం దృష్ట్యా తప్పనిసరిగా వ్యాయామం చేయాలి. జిమ్ చేసే ముందు 5 నుంచి 10 నిమిషాలు చిన్నచిన్న కసరత్తులు చేయాలి. లేకుంటే నరాలు పట్టేస్తాయి. వికారాబాద్ పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో గత 14 సంవత్సరాలుగా జిమ్ సెంటర్ నడిపిస్తున్నాను. ఎంతోమంది యువత మా వద్ద శిక్షణ పొంది పోలీసు ఉద్యోగాల్లో చేరారు. ఆ తర్వాత కూడా జిమ్‌కు రావడాన్ని కొనసాగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా యువత వస్తున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో త్వరలో జిల్లాస్థాయి బాడీబిల్డర్‌ల పోటీలు జరుగనున్నాయి. పోటీల్లో పాల్గొనేందుకు యువకులను సన్నద్ధం చేస్తున్నాం.

ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉంటారు..

-ప్రీతి, గృహిణి, వికారాబాద్



వ్యాయామం చేయడం వల్ల నేను ప్రతి రోజు ఉల్లాసంగా ఉంటున్నాను. మనం తీసుకునే ఆహారం సక్రమంగా లేకపోవడంతో నాజూగ్గా ఉన్నవారు కాస్త లావుగా తయారవుతున్నారు. బరువు పెరుగడం వల్ల పనులు సక్రమంగా చేసుకోలేకపోవడమే కాదు, అనారోగ్యాలబారిన పడే అవకాశం ఉంటుంది. వికారాబాద్ పట్టణంలో ఉన్న జిమ్‌లకు యువకులే కాదు యువతులు కూడా చాలామంది వ్యాయామం చేయడానికి వస్తున్నారు. ప్రతి రోజు మనం చేసుకునే పనుల్లో భాగంగానే వ్యాయామానికి సమయం కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ప్రతి ఒక్కరూ జిమ్‌కు వెళ్లడం అలవాటు చేసుకోవాలి. వికారాబాద్ పట్టణంలో పలు జిమ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి.


యువకుడికి శిక్షణ ఇస్తున్న జిమ్ మాస్టర్ సద్దామ్

మహిళలకు ఉచిత శిక్షణ..ఉపాధి

-చేతివృత్తులపై ఆసక్తి చూపుతున్న మహిళలు
-బైరెడ్డి సహకారం.. బ్రెడ్ సొసైటీ ఆధ్వర్యంలో మగ్గం శిక్షణ
-మగ్గం శిక్షణపై మక్కువ చూపుతున్న మహిళలు


చీరలపై మగ్గం అల్లికలు వేస్తున్న మహిళలు

వికారాబాద్ టౌన్ : మహిళల్లో కొందరు మాత్రమే చదువుకుని ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారు. చాలామంది వంటింటికే పరిమితం అవుతున్నారు. అలాంటివారి కోసం వికారాబాద్ పట్టణంలోని గాంధీ కాలనీకి చెందిన విజయ్‌రాజ్ అనే వ్యక్తి ఈ ఏడాది వికారాబాద్ పట్టణంలోని మారుతీనగర్ కాలనీలో 45మంది మహిళలకు జార్దోషి మగ్గం అల్లికల శిక్షణను బ్రెడ్ సొసైటీ ఆధ్వర్యంలో బైరెడ్డి స్వచ్ఛంద సంస్థ సమకారంతో అందిస్తున్నారు. మహిళలకు మగ్గం పనులను నేర్చుకుని స్వయం ఉపాధితో ఎదగడానికి అవకాశం ఉంటుంది. పట్టణంలోని చాలామంది మహిళలు ఈ శిక్షణను పొందేందుకు ప్రతిరోజు సెంటరుకు రావడం జరుగుతుంది. పేదవారి కోసం స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి ఉచితంగా శిక్షణ అందించడం సంతోషంగా ఉందని పలువురు మహిళలు అంటున్నారు. గత సంవత్సరం కూడా ఆలంపల్లి, గంగారంలో నిరుద్యోగ యువతులకు, సెల్‌ఫోన్ సర్వీసింగ్ పనులను 45మంది మహిళలకు తమ సొంత ఖర్చులతో కుట్టుమిషన్ శిక్షణను అందించారు. ఇప్పటివరకు మూడు కుట్టుమిషన్ బ్యాచ్‌లు పూర్తి అయ్యాయి. ప్రస్తుతం మారుతీనగర్‌లో మగ్గం అల్లికలు ఉచితంగా నేర్పిస్తున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి : నవ్యశ్రీ, మగ్గం శిక్షకురాలు



పట్టణంలో మొట్టమొదటిసారిగా మగ్గం అల్లికలను మహిళలకు ఉచితంగా నేర్పిస్తున్నాం. మహిళలు సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మగ్గం అల్లికల శిక్షణ 45 రోజుల పాటు ఉంటుంది. అల్లికలను నేర్చుకునేందుకు సంబంధిత మెటీరియల్‌ను ఉచితంగా అందిస్తున్నాం. మధ్యాహ్నం సమయంలో ఉచిత భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నాం. నేర్చుకోవాలనుకున్న మహిళలు నగరానికి వెళ్లి నేర్చుకోవాల్సి ఉంటుంది. ఆసక్తిగలవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, పదివేల ఫీజును చెల్లించి నేర్చుకోవాల్సి ఉంటుంది. కానీ బైరెడ్డి స్వచ్ఛంద సంస్థ వారు మహిళల మేలు కోసం ఉచితంగా శిక్షణను అందిస్తున్నారు.

శిక్షణతో మహిళకు ఉపాధి : పద్మ, పరిగి



చాలామంది మహిళలు వంటింటికి పరిమితవుతున్నారు. కొన్ని శిక్షణలు పొంది ఇంట్లో కూర్చుని సంపాదించే అవకాశాలు చాలా ఉన్నాయి. కానీ మహిళలు ఎవరూ వీటి పట్ల శ్రద్ధ చూపడం లేదు. పలు స్వచ్ఛంద సంస్థలు అందించే ఉచిత శిక్షణలను సద్వినియోగం చేసుకుని, ఉపాధి అవకాశాలను సంపాదించుకోవాలి. మహిళలందరి కోసం బైరెడ్డి స్వచ్ఛంద సంస్థ వారు ఒక రూపాయి ఆశించకుండా ఉచితంగా మగ్గం అల్లికల శిక్షణను అందించడం చెప్పుకోదగ్గ విషయం. అల్లికలు నేర్చుకునేందుకు పరిగి నుంచి వికారాబాద్‌లో ఉన్న కేంద్రానికి ప్రతి రోజు వస్తున్నాం. శిక్షణలో శిక్షకులు చాలా చక్కగా మగ్గం అల్లికలను నేర్పిస్తున్నారు.

మగ్గం అల్లికలు నేర్చుకోవడం సులభంగా ఉంది : కవిత, మంచన్‌పల్లి



మగ్గం అల్లికలు నేర్చుకోవడం సులభంగా ఉంది. శిక్షకులు ప్రతి రోజు శ్రద్ధగా అల్లికలను నేర్పిస్తున్నారు. చీరలకు, జాకెట్లకు మగ్గం అల్లికలను నేర్పించడం జరుగుతుంది. అల్లికలు నేర్చుకున్న మహిళలు ఉపాధి పొందేందుకు మంచి అవకాశం. రెండు మూడు చీరలకు, జాకెట్లకు అల్లికలను వేస్తే, 5నుంచి 6 వేల రూపాయలను ఇంట్లో కుర్చుని సంపాదించుకునే అవకాశం ఉంది. వికారాబాద్ పట్టణంలోని శిక్షణ కార్యక్రమానికి మొదటిసారిగా స్వచ్ఛంద సంస్థవారు ఉచితంగా అందిస్తూ మధ్యాహ్న సమయంలో భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 28 రకాల అల్లికలను నేర్పిస్తున్నారు.

పేదల కోసమే స్థాపించాం : విజయ్‌రాజ్, బ్రెడ్ సొసైటీ వ్యవస్థాపకుడు



పేదల అభివృద్ధి కోసమే బ్రెడ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థను ప్రారంభించాను. ఇప్పటికి చాలా కార్యక్రమాలు నిర్వహించాను. దాతల సహకారంతో పేదలకు స్వయం ఉపాధిని అందించేందుకు కుట్టుమిషన్, సెల్‌ఫోన్ రిపేరింగ్, ఇతర రంగాల్లో కూడా శిక్షణ ఇచ్చాం. ప్రస్తుతం బైరెడ్డి స్వచ్ఛంద సంస్థ సహకారంతో బ్రెడ్ సొసైటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా మహిళలకు మగ్గం అల్లికల శిక్షణను 45 పాటు ఇస్తున్నాం. దీంతో మహిళలు స్వయం ఉపాధితో ఎదగడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటివరకు 500మంది మహిళలకు స్వయం ఉపాధిపై అవకాశం కల్పించాం. రానున్న రోజుల్లో నిరుద్యోగ మహిళలకు వినూత్న రకాల్లో మరిన్ని సేవలను అందుబాటులోకి తెస్తాం.

దేశంలోనే తొలి ఉపాధ్యాయురాలు

సావిత్రిబాయి ఫూలే

- సతీసహగమనానికి స్వస్తి పలికిన మహనీయురాలు
- తెలంగాణలోని నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో బంధువులు
- అనేక ఉద్యమాలకు శ్రీకారం
- నేడు సావిత్రిబాయి పూలే జయంతి

వికారాబాద్ రూరల్ : నాటి అనాగరిక కాలంలో మహిళలకు చదువు అనే శబ్ధం కూడా వినిపించేది కాదు. నేడు దేశంలో మహిళలకు చదువు దరి చేరింది అంటే గొప్ప మహనీయురాలైన సావిత్రిబాయి పూలే పుణ్యమే. నాడు మహిళలు అక్షరం ముక్కరాక చదువుకు దూరమవుతున్న తరుణంలో సావిత్రిబాయి పూలే నడుంబిగించి ప్రతి మహిళ అక్షరాస్యులుగా మారాలనే దృఢ సంకల్పంతో అడుగు ముందుకేశారు.

జననం..

సావిత్రిబాయి పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లా నయాగావ్ గ్రామంలో 1831 జనవరి 3న జన్మించింది. ఓ రైతు కుటుంబంలో జన్మించిన ఆమె ప్రజలకు విద్యనందించేందుకు పాటు పడడం గొప్ప విషయమన్నారు. సావిత్రిబాయి పూలేకు తెలంగాణ ప్రాంతంతో సంబంధం ఉంది. వీరి బంధువులు నిజామాబాద్ జిల్లా బోధన్, నాందేడ్, కొండల్‌వాడి ప్రాంతంతో పాటు ఆదిలాబాద్ జిల్లా చుట్టూ పక్కల ఉన్నారు. బోధన్ ప్రాంతంలో మున్నూరు కాపులు వీరికి దగ్గరి బంధువులు.

వివాహం..

సావిత్రిబాయి 9వ ఏటా 12 ఏండ్ల జోతిరావు పూలేను 1840లో వివాహం చేసుకుంది. ఈ దంపతులకు పిల్లలు లేరు. కానీ యశ్వంత్‌రావు అనే బాలుడిని బ్రాహ్మణ కుటుంబంలో ఓ వితంతు కుమారుడిని దత్తత తీసుకొని పోషించుకున్నారు.

భర్త ప్రోత్సాహం..

అప్పటికీ దేశంలో మహిళలకు చదువనే పదం కూడా తెలియని దుస్థితి. దీంతో సావిత్రిబాయి పూలే భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరభ్యాసం చేసి విద్యావంతురాలైంది. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద, సమన హక్కులు నిరాకరింపడిన దేశంలో ఆ నాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణ సంప్రదాయాలను ఆదిపత్య వర్గాలను దిక్కరించి భారతదేశపు మొట్ట మొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలలు ప్రారంభించింది.

తొలి పాఠశాల ప్రారంభం..

1848 మే 12న దేశంలో బహుజనులు చదువు నేర్చుకునేందుకు మొట్ట మొదటి పాఠశాలను ప్రారంభించారు. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని దిశాలి సావిత్రిబాయి పూలే. కేవలం నాలుగు ఏండ్లలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలు ప్రారంభించి ఉచిత విద్యనందించారు. 1848లోనే దేశంలోనే విద్యా ఉద్యమం ప్రారంభించిన మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే. దళితుల స్త్రీ విద్యా వ్యాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె వయస్సు 18 ఏండ్లు మాత్రమే నిండాయి. ఆమె జీవిత కాలంలో మొత్తం 52 పాఠశాలలను ప్రారంభించారు. ఈ క్రమంలో సావిత్రిబాయి పూలే ఆదిపత్య కులాల వారి నుంచి అనేక దాడులను, అవమానాలను ఎదుర్కొన్నారు.

గృహ బహిష్కరణ..

1849లో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులను గృహ బహిష్కరణకు గురి చేశారు. అప్పట్లో సావిత్రిబాయి పూలే మానవ హక్కులు, సామాజిక సమస్యలు, స్త్రీలను చైతన్య పర్చడానికి 1852లో 'మహిళ సేవా మండల్' సంఘాన్ని స్థాపి ంచారు. సమస్యలకు తోడుగా కుల పితృస్వామ్య వ్యవస్థలకు వ్యతిరేకంగా స్త్రీల సాధికారిత కోసం ఈ సంస్థ ఎంతోగాను కృషి చేసింది. మహిళ హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినాదించిన మహిళ సావిత్రిబాయి పూలే.

1873లో 'సత్యశోధక్ సమాజ్'..

అసత్యాలతో అగ్ర వర్ణ దుర అహంకారపు నిచ్చన మెట్ల కుల వ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో సత్యాన్ని శోధించడానికి 1873లో భర్తతో కలిసి 'సత్యశోధక్ సమాజ్'ను ప్రారంభించి బాల్య వివాహాలకు, మూఢ నమ్మకాలకు, సతీసహగమనానికి, వితంతువు పునర్‌వివాహాలకు, అసమాన బ్రాహ్మ నిజ వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారు. బాల్యంలోనే వైదవ్యాన్ని అనుబవించే ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. గర్భవతులైన వారికి పురుడుపోసి వారికి కళ్లల్లో వెలుగు చూశారు. అలా పురుడు పోసుకొని వదిలేసి పోయిన బిడ్డను హక్కున చేర్చుకున్నారు. ఆ బిడ్డకు యశ్వంత్‌గా నామకరణం చేసి వారి ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పెంచి పెద్ద చేశారు. సత్యశోధక్ సమాజ్ మహిళ విభాగం సావిత్రి బాయి పూలే నేతృత్వంలో జరిగింది. 1873 డిసెంబర్ 25ను భార్యను కోల్పోయిన యువకుడికి తన స్నేహితురాలి కుమార్తెతో సావిత్రి బాయి పూలే వివాహం జరిపించారు.

వివిధ రకాల ఉద్యమాలు..

1868 నుంచి సావిత్రి బాయి పూలే అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1870లో ఒకసారి, 1896లో మరో సారి దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడినప్పుడు పూలే దంపతులు చాలా కృషి చేశారు. అదేవిధంగా సావిత్రి బాయి పూలే ప్రారంభించిన పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించారు. సావిత్రి బాయి పూలే సంఘసంస్కర్త, రచయిత్రిగా కూడా వేగుచుక్కగా నిలిచారు. 1891లో కవిత సంపుటి, కావ్యపూలే , పావన కాసి, సుబోద్, రత్నాకర్‌ను రచించి ఆమె ఉపన్యాసాల్లో కొన్ని, 1892లో మరికొన్ని పుస్తక రూపంలో వచ్చాయి.



జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే

జ్యోతిరావు పూలే మరణం..

జ్యోతిరావు పూలే 1890 నవంబర్ 20 మరణించడంతో సావిత్రిబాయి అంతులేని దుఃఖ సాగరంలో మునిగిపోయారు. ఆ దుఃఖంలోనే మరో ఆదర్శానికి శ్రీకారం చుట్టారు. భర్త చితికి ఆమెనే స్వయంగా నిప్పుపెట్టి కొత్త సాంప్రదాయానికి తెరలేపారు. దేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన ఇది. పూలే మరణనంతరం సత్యశోధక్ బాధ్యతలను ముందుండి నడిపించింది.

1897లో ప్లేగు వ్యాధి..

1897లో ప్లేగు వ్యాధి నగరాన్ని వనికించింది. నగరం అంత ఎడారిగా మారింది. జనం అంత దగ్గరలోని అడవుల్లోకి వెళ్లిపోయారు. అయిన సావిత్రిబాయి పూలే కొడుకు యశ్వంత్‌తో కలిసి వ్యాధిగ్రస్తులకు సేవలు చేశారు. ప్లేగూ వ్యాధి సోకిన మాంగ్ లాంటి దళిత కులాలకు చెందిన చిన్న పిల్లలకు చికిత్స చేసి కాపాడింది. చివరకు ఆ ప్లేగు వ్యాధి ఆమెకు సోకి 1897 మార్చి 10న మరణించింది. సావిత్రి బాయి పూలేకు యశ్వంత్ అంత్యక్రియలు జరిపించాడు. అప్పటి నుంచి సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని జయంతిగా భారతదేశ మహిళ ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

నక్కల వాగుకు మహర్దశ

- కోటి 72 లక్షలతో బ్రిడ్జి నిర్మాణం
- గత వారమే టెండర్ ప్రక్రియ పూర్తి
- అతి త్వరలోనే నిర్మాణపు పనులు ప్రారంభం
- వర్షకాలంలో తప్పనున్న గంటల తరబడి నిరీక్షణ
- హర్షం వ్యక్తం చేస్తున్న వాహనదారులు, ప్రయాణికులు

బషీరాబాద్ : ప్రభుత్వం మేరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. అందులో భాగంగానే తాండూరు-బషీరాబాద్ ఆర్అండ్‌బీ రోడ్ మార్గంలో గోట్టుగఖుర్దు గేట్ సమీపం నుంచి ప్రవహిస్తున్న నక్కల వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.కోటి 72 లక్షల నిధులను మంజూరు చేసింది. దీంతో అధికారులు టెండర్ ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు, నిర్మాణపు పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. అతి త్వరలోనే బ్రిడ్జి నిర్మాణాపు పనులు ప్రారంభమైతాయని ఏఈ రాజారాం తెలిపారు. నక్కల వాగుపై నిర్మించే బ్రిడ్జి నిర్మాణం పూర్తైతే వాహనదారుల, ప్రయాణికుల కష్టాలు దూరం కానున్నాయి. ప్రస్తుతం అక్కడా కాజ్‌వే ఉండడంతో వర్ష కాలం వచ్చిందంటే చాలు వాగు ఉప్పొంగి గంటల తరబడి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు నాన ఇబ్బందులు పడే వారు. తాండూరుకు వెళ్లాలంటే ఈ మార్గం తప్ప మరో మార్గం అందుబాటులో లేకపోవడంతో అత్యవసర సమయంలో చాలా ఇబ్బందులు పడ్డా సందర్భాలు ఉన్నాయి. ఈ సంవత్సరం వర్ష కాలంలో వాగు ఉప్పొంగడంతో పోలీస్ స్టేషన్ ప్రారంభానికి వచ్చే హోం మంత్రి సాయంత్రం వరకు వేచి చూడాల్సి వచ్చింది. వాగు ఉధృతి తగ్గిన తర్వాతనే హోం మంత్రి రవాణా మంత్రి మహేందర్‌రెడ్డి కలిసి పోలీస్ స్టేషన్ ప్రారంభానికి వచ్చారు.

బ్రిడ్జి నిర్మాణంతో ప్రయాణికులకు మేలు...

గోట్టుగఖుర్దు నక్కల వాగుపై బ్రిడ్జి నిర్మాణంతో ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి. వర్షకాలంలో వాగు పొంగినప్పడు రోడ్డు పై గంటల తరబడి ప్రయాణికులు వాహనదారులు గంటల తరబడి నిరీక్షించే వారు. వాగు ఉధృతి తగ్గేందుకు కనీసం గంట నుంచి మూడు గంటల సమయం పట్టేది. బషీరాబాద్ నుంచి తాండూరు ఇతర ప్రదేశాలకు వెళ్లాలంటే ఈ మార్గం ఒక్కటే కావడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడక తప్పలేదు. ప్రతి రోజు వందల సంఖ్యలో సైకిల్ మోటర్లు, వాహనాలు, బస్సులు ఈ రోడ్డు మార్గం గుండా ప్రయాణం చేస్తుంటాయి. మండలంలోని గ్రామాల ప్రజలే కాకుండా, కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా ప్రయాణికులు, వాహనదారులు రోడ్డు గుండా ప్రయాణం చేస్తుంటారు. బ్రిడ్జి నిర్మాణం ప్రారంభంమై, త్వరగా పూర్తైతే ప్రయాణికులకు మేలు జరుగుతుంది. వర్షకాలంలో ఏ రాత్రి వచ్చిన ఇంటికి వెళ్లోచని ప్రయాణికులు భరోసతో రోడ్డు గుండా రావడం జరుగుతున్నది.



పోలీస్‌స్టేషన్ ప్రారంభించేందుకు వాగుమీదుగా వస్తున్న హోం మంత్రి, రవాణా శాఖ మంత్రి (ఫైల్)

నిధులు మంజూరు కావడం...

నక్కల వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని గోట్టుగఖుర్దు గ్రామస్తుడు, మాజీ టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వర్షకాలంలో వాగు పొంగినప్పుడు గ్రామంలోకి రావడానికి చాలా కష్టంగా ఉంటుందని, ఉధృతి తగ్గిన తర్వాతనే గ్రామంలోకి రావటం జరిగేదన్నారు. వాగుపై బ్రిడ్జి ఏర్పాటుతో గ్రామ ప్రజల కష్టాలతో పాటు, మండల ప్రజల రవాణా ఇబ్బందులు తొలుగుతాయన్నారు.



గొట్టుగ వాగుపై ప్రస్తుతం ఉన్న కాజ్‌వే..



వర్షకాలంలో కాజ్‌వే పై నుంచి వాగు ఉధృతి





వికారాబాద్ ప్రతినిధి : మద్దూర్ మండల నాయకులు బాల్‌సింగ్‌నాయక్,ఎంపీటీసీ ఏన్గుల భాస్కర్, కోస్గి మండల నాయకులు ప్రతాప్‌రెడ్డి తదితరులు నూతన మంత్రి మహేందర్‌రెడ్డి,ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

నియోజకవర్గం అభివృద్ధికి సహకరించండి

దౌల్తాబాద్ : ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి, జడ్పీచైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డిని దౌల్తాబాద్, కొడంగల్, కోస్గి మండలాల టీఆర్‌ఎస్ నాయకులు హైద్రాబాద్‌లోని మంత్రి నివాసంలో మంగళవారం కలిసి నూతన ఏడాది శుభాకంక్షలు తెలిపారు.ఈసందర్భంగా టీఆర్‌ఎస్వీ వికారాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ కోట్ల మహిపాల్, కోస్గీ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు భాస్కర్, నియోజకవర్గ టీఆర్‌ఎస్ నాయకులు మధుసూదన్‌యాదవ్ పుష్పగుచ్ఛం అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. నియోజవర్గం అభివృద్ధి కోసం పలు అభివృద్ధి పనులు మంజూరు చేయాలని విన్నవించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని అభివృద్ధి పనులకై ప్రతిపాధనలు సిద్ధం చేయాలని సూచించారు.కొడంగల్ నియోజకవర్గంలోని 5 మండలాల అభివృద్ధి కోసం ప్రతి టీఆర్‌ఎస్ కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలందించాలని, ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలన్నారు.ఇప్పటికే అన్ని మండలాల్లో మిషన్ భగీరథ పనులు, బీటీ రోడ్లు, సీసీరోడ్లు పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ నూతన భవనాలు, అదనపు గదుల నిర్మాణం, మినీ ట్యాంక్‌బండ్ పనులు,కాలేజి భవనాలు, తాగునీటి సౌకర్యం కల్పించేందుకు నివేదికలు సమార్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జడ్పీ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్‌ఎస్ నాయకుల

ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ



అయ్యప్ప స్వామికి హారతి ఇస్తున్న వెంకటయ్యస్వామి దంపతులు

బొంరాస్‌పేట : మండల కేంద్రంలోని వెంకటయ్యగౌడ్ స్వామి ఇంట్లో మంగళవారం అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తాండూరుకు చెందిన జగదీశ్ అయ్యప్ప గురుస్వామి ఆధ్వర్యంలో గణపతి పూజను మొదలుకుని లక్ష్మీ అమ్మ వారి పూజతో పాటు సుబ్రమణ్యస్వామి పూజ, అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవాన్ని ప్రారంభించారు. పాలు, పండ్లు, పెరుగు, తేనె, నెయ్యి వంటి పంచామృతాలతో పాటు వివిధ రకాల పండ్లు, పూలతో స్వామికి అభిశేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పద్దెనిమిది మెట్ల పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తాండూరుకు చెందిన శేఖర్‌స్వామి, మహబూబ్‌నగర్ భజన మండలి వారు ఆలపించిన అయ్యప్ప స్వామి భక్తి పాటలు ఆకట్టుకున్నాయి.

స్వాములు పాటలు పాడుతూ, అయ్యప్పస్వామి శరణుఘోశతో భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమానికి స్వాములు విజయవర్ధన్ గురుస్వామి, గోవర్ధన్‌స్వామి, జగదీశ్ స్వామి, వివిధ గ్రామాల నుండి అయ్యప్ప స్వాములు, ప్రజలు,భక్తులు హాజరయ్యారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

స్వయం పరిపాలన దినోత్సవంలో హెచ్‌ఎం శ్రీనివాస్



ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులతో సిబ్బంది

మర్పల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొంషట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. తోటి విద్యార్థులకు పాటాలు బోధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేందుకు విద్యార్థులు తక్కువ శాతం హాజరవుతూ ప్రైవేటు పాఠశాలలకు వెళ్లేవారని, దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో లక్షల రూపాలయతో మౌలిక వసతులు కల్పించడంతో ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరినప్పుడు వారి తల్లిదండ్రుల కలలను సాకారం చేసినవారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధూకర్, జ్యోతి, కేశవులు, విజేందర్‌రెడ్డి, అరుణ, వెంకటేశం, రజిత,విద్యార్థులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రేగడిమైలారం ఉన్నత పాఠశాలలో కేక్‌కట్ చేస్తున్న హెచ్‌ఎం వెంకటేశ్



బొంరాస్‌పేట అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల మధ్య కేక్‌కట్ చేస్తున్న టీచర్

కొడంగల్

ntnews.com ntvikarabad.com

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రుద్రారంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ దామోదర్‌రెడ్డి

కొడంగల్, నమస్తే తెలంగాణ : మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద రోడ్డు పనులు మంజూరు కాగా గ్రామ సర్పంచ్ దామోదర్‌రెడ్డి రోడ్డు పనులకు ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో భాగంగా ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో రూ.25లక్షలు మంజూరు కాగా అంబేద్కర్ కూడలి నుంచి ఎల్లమ్మ దేవాలయం వరకు, అంబేద్కర్ కూడలి నుంచి మల్లేశం దేవాలయంల వరకు సీసీ రోడ్డు పనులు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయిలు, వెంకటయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల కోసం బస్‌పాస్ క్యాంపు ఏర్పాటు



బస్‌పాస్ క్యాంపులో మాట్లాడుతున్న వీహెచ్‌పీఎస్ ఇన్‌చార్జి నర్సిములు

వికారాబాద్ ప్రతినిధి: దివ్యాంగుల సౌకర్యార్థం కొడంగల్ బస్టాండ్‌లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపుని నిర్వహించినట్లు వీహెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కావలి నర్సిములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులకు బస్‌పాస్ సౌకర్యాలు అందుకోవడంలో తలెత్తుతున్న ఇబ్బందులను అధికమించేందుకు కొడంగల్ బస్టాండ్‌లో వారికి అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేయండ జరిగిందన్నారు. క్యాంపులో మొత్తం 30 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీసీ అధికారులు వెంకట్రాములుతో పాటు వికలాంగులు పాల్గొన్నారు.

క్షేత్ర పర్యటనలో హార్టీకల్చర్ విద్యార్థులు



ఏడీఏతో మాట్లాడుతున్న విద్యార్థినులు

చేవెళ్ల, నమస్తే తెలంగాణ : వనపర్తి జిల్లాకు చెందిన ఉద్యానవన శాఖ బీఎస్సీ చదువుతున్న విద్యార్థినులు పలువురు మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఉన్న పశుసంవర్థక శాఖ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా డివిజన్ పశుసంవర్థక శాఖ ఏడీఏ మధుసూదన్‌తో కలిసి పశువులకు సంబంధించిన వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా డివిజన్ పశుసంవర్థక శాఖ ఏడీఏ మధుసూదన్ మాట్లాడుతూ.. రైతుల సమస్యలను అధ్యయనం చేసేందుకు వచ్చిన విద్యార్థినులు రైతులకు సలహాలు,సూచనలు ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్ర కొండా లక్ష్మణ్ బాబుజీ ఉద్యాన విశ్వవిద్యాలయం, వనపర్తి జిల్లాకు చెందిన బీఎస్సీ హార్టీకల్చర్ డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు ప్రాజెక్టు నిమిత్తం గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థునులు గ్రామంలో రైతులు పండిస్తున్న కూరగాయ పంటలైన క్యారెట్, బీట్‌రూట్, చామంతి, పత్తి, అల్లోవేరా, కలబంద, టమాటా తదితర పంటలను పరిశీలించి రైతులను సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. రైతులకు అవసరమైన సమాచారం సబ్సిడీలు, సాగు పద్ధతి, పురుగు మందులు, భూసార పరీక్షలు, సస్యరక్షణ చర్యలు, పశుపోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థినులు స్వాతి, మౌనిక, రవళి, చిట్టి, ఐశ్వర్య, అఖిల, పూజిత, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

పరిగి

ntnews.com ntvikarabad.com

గూడూరులో శివమాలధారణలు

దోమ : దోమ మండల పరిధిలోని గూడూరు వీరభద్ర స్వామి దేవాలయంలో మంగళవారం పూర్ణిమ ఆరుద్ర నక్షత్రం సందర్భంగా దోమ, కుల్కచర్ల మండలాలకు చెందిన వందమంది యువకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శివమాలలు ధరించారు. శ్రీ శివనందు గురుస్వామి ఆధ్వర్యంలో యువకులు మాలలు ధరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో సర్పంచ్ యాదవరెడ్డి, స్థానికులు క్రిష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, గురుస్వామి శంకర్, శివస్వాములు, శివభక్తులు పాల్గొన్నారు.

18న పరిగి మండల సమావేశం

పరిగి, నమస్తే తెలంగాణ : పరిగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 18వ తేదీన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కె.విజయప్ప తెలిపారు. ఎంపీపీ జ్యోతి అధ్యక్షతన ఈనెల 18వ తేదీ ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ఎంపీటీసీలు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, వివిధ శాఖలకు చెందిన మండల, డివిజన్ స్థాయి అధికారులు హాజరుకావాలని కోరారు.

రేపు పరిగిలో శివదీక్ష మాలధారణ

పరిగి, నమస్తే తెలంగాణ : పరిగి పట్టణంలోని అనంతరెడ్డినగర్‌లో గల శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో ఈనెల 4వ తేదీన శివదీక్ష మాలధారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు. 4వ తేదీ గురువారం తెల్లవారుజామున కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఆలయ అర్చకులు జంగం నటరాజేశ్వర్ గురుస్వామి శివదీక్ష మాలధారణ చేస్తారని వారు చెప్పారు. వివరాలకు 9440570857, 9440331251లలో సంప్రదించాలని కోరారు.

పింఛన్ డబ్బులు లేక పోస్టాఫీసు ఎదుట పడిగాపులు



కులకచర్ల పోస్టాఫీసు ఎదుట పింఛన్ డబ్బుల కోసం ఎదురుచూస్తున్న పింఛన్‌దారులు

కులకచర్ల : పింఛన్ డబ్బులు తీసుకోవడానికి కులకచర్ల పోస్టాఫీసుకు వచ్చిన పింఛన్‌దారులకు పోస్టాఫీసులో డబ్బులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పింఛన్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని పింఛన్‌దారులు వాపోతున్నారు. తమ కష్టాలను గుర్తించిన ప్రభుత్వం పింఛన్ డబ్బులు అందిస్తున్నా.. పోస్టాఫీసుల దగ్గర డబ్బులు లేకపోవడంతో పోస్టాఫీసు చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు. పింఛన్‌దారులకు సక్రమంగా డబ్బులు అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పింఛన్‌దారులు కోరుతున్నారు.

మరికల్‌ను మండలంగా ఏర్పాటు చేయాలి

కులకచర్ల : విలీన గ్రామాలను వికారాబాద్ జిల్లాలో కలుపుతూ మరికల్ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న సమ్మె 16వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మరికల్ పరిసర గ్రామాలను మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్‌లో కలపడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. తమ గ్రామాలు కులకచర్లలో ఉన్నప్పుడు గ్రామాల సమస్యలు తీరేవని ప్రస్తుతం వికారాబాద్ నుంచి విడిపోవడంతో గ్రామాలు నిధుల సమస్యలతో అంధకారంగా మారాయని అన్నారు. కార్యక్రమంలో నాయకులు వీరసింహారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రామ్మోహన్‌శర్మ, రాజు, కృష్ణాజీ, సత్యయ్య, నర్సింహులు, శ్రీను, కృష్ణయ్య, సంతు, హర్షిత్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అయ్యప్ప ఇరుముడి పూజ

పూడూరు : పూడూరు మండలం వికారాబాద్-మన్నెగూడ రోడ్డు మార్గంలో ఉన్న హనుమాన్ దేవాలయం వద్ద బుధవారం ఉదయం 10 గంటల నుంచి అయ్యప్ప ఇరుముడి పూజ నిర్వహిస్తున్నట్లు గురుస్వాములు శ్రీనివాస్‌స్వామి, గురుమూర్తిస్వామి, రాజేశ్వర్‌స్వామిలు తెలిపారు. హనుమాన్ దేవాలయం వద్ద సన్నిధానంలో సుమారు 30మంది స్వాములు ఉన్నారు. ఇరుముడి పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములు శబరికి బయలుదేరనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని స్వాములు కోరారు.





మాట్లాడుతున్న సర్పంచ్ రాఘవేందర్‌రావు

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

దోమ : దోమ మండలం ఐనాపూర్ పాఠశాలలో విద్యార్థులకు సంతూర్ సోప్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ రాఘవేందర్‌రావు హాజరయ్యారు. సంస్థ తరపున విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు విప్రో సంస్థ సేల్స్ మేనేజర్ వర్షిణి తెలిపారు. ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మినీట్యాంక్ నిర్మాణం పూర్తి చేయరా..?

అర్ధంతరంగా ఆగిపోయిన పనులు.. ఇబ్బందుల్లో విద్యార్థులు

పూడూరు : కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణితో అర్ధంతరంగా మంచినీటి ట్యాంక్ నిర్మాణం పనులు నిల్చిపోయాయి. పూడూరు మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో 200మంది విద్యార్థినిలకు సరిపడు మంచినీటి సౌకర్యం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. దీంతో కాంట్రాక్టర్ ట్యాంక్ నిర్మాణం పనులు ప్రారంభించి, గత రెండునెలల క్రితం అర్ధంతరంగా పనులను నిలిపివేశారు. మంచినీటి మినీ ట్యాంక్ నిర్మాణం పనులు పూర్తి అయితే నల్ల ఏర్పాటుతో విద్యార్థినిలు దుస్తులను అక్కడే శుభ్రం చేసుకోవచ్చని సంతోషించారు. కానీ కాంట్రాక్టర్ పనులను నిలిపివేయడంతో పాఠశాల విద్యార్థులు నిరాశకు గురవుతున్నారు. అలాగే పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతలు, మురుగు కాల్వ నిర్మాణం చేయకపోవడంతో పాఠశాల మైదానంలో మురుగునీరు పారుతున్నది. దీంతో విద్యార్థినిలు క్రీడా మైదానంలో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి త్వరగా ట్యాంక్ నిర్మాణం పనులు జరిగేలా చూసి, పాఠశాల ప్రహరీలో ఆవరణలలో ప్రవహిస్తున్న మురుగు వెళ్లిపోయేలా ఇంకుడు గుంత లేదా మురుగు కాల్వను ఏర్పాటు చేయాలని విద్యార్థినిల తల్లిదండ్రులు కోరుతున్నారు.



నిలిచిపోయిన ట్యాంక్ నిర్మాణం, గ్రౌండ్‌లో పారుతున్న మురుగు నీరు

'పరిగిలో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి'



డిప్యూటీ తహసీల్దార్‌కు మెమోరాండం అందజేస్తున్న నాయకులు

పరిగి, నమస్తే తెలంగాణ : పరిగిలో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల శాఖ అధ్యక్షుడు డి.బాబయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోళ్ల యాదయ్య, జేఏసీ నియోజకవర్గ చైర్మన్ ఎం.నాగేశ్వర్‌లు కోరారు. ఈ మేరకు మంగళవారం పరిగిలో డిప్యూటీ తహసీల్దార్‌కు వారు మెమోరాండం అందజేశారు. కందుల కొనుగోలు కేంద్రం లేకపోవడం వల్ల రైతులు దళారుల చేతిలో క్వింటాలుకు వెయ్యి నుంచి 1500 రూపాయలు వరకు మోసపోతున్నారని పేర్కొన్నారు. రైతుల శ్రేయస్సు కోసం పరిగిలో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. కందుల కొనుగోలు కేంద్రం ద్వారా రైతుల వద్ద కందులు కొనుగోలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

టీయూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



పరిగి, నమస్తే తెలంగాణ : టీయూటీఎఫ్ పరిగి మండల క్యాలెండర్‌లను మంగళవారం ఎంపీడీవో కే.విజయప్ప, టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణరెడ్డిలు ఆవిష్కరించారు. పరిగిలోని మండల విద్యా వనరుల కేంద్రం వద్ద టీయూటీఎఫ్ 2018 క్యాలెండర్‌లను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీయూటీఎఫ్ జిల్లా ప్రచార కార్యదర్శి సున్నగంటి రాజు, జిల్లా కార్యదర్శులు గోపాల్, సిద్దిరాజప్రభు, బస్వరాజ్, పరిగి మండల అధ్యక్ష, కార్యదర్శులు కరుణాకర్, నరేందర్, నాయకులు బాలకృష్ణ, వేణుకుమార్, భీమయ్య, కిరణ్, వెంకటయ్య, సుందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్..

టీఎస్‌యూటీఎఫ్ 2018 క్యాలెండర్‌లను ఎంపీడీవో విజయప్ప ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కరుణాకర్, పరిగి మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.జైపాల్, వి.పాండురంగాచారి, నాయకులు మోయిజ్‌ఖాన్, శంకర్‌రావు, రామస్వామి, రాంచంద్రయ్య, రహీం, ప్రభు, శ్రీనివాస్, బాలక్రిష్ణ, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కోస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ -నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
T² తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

రవాణా మంత్రి మహేందర్‌రెడ్డిని కలిసిన టీఆర్‌ఎస్ నాయకులు

యాచారం : రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పట్నం మహేందర్‌రెడ్డిని మండల టీఆర్‌ఎస్ నాయకులు జడ్పీటీసీ రమేష్‌గౌడ్ సమక్షంలో మంగళవారం కలిసారు. నూతన సంవత్సరం సందర్భంగా మంత్రి మహేందర్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డిని సైతం వారు కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కృషిచేయాలని, పార్టీని అంచలంచెలుగా అభివృద్ధి చేయాలని మంత్రి మహేందర్‌రెడ్డి వారికి సూచించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రమేష్‌గౌడ్, టీఆర్‌ఎస్ మండల అద్యక్షుడు అచ్చన మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి తలారి మల్లేష్, టీఆర్‌ఎస్ నాయకులు శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరోజే.. రూ.50 కోట్లు

-డిసెంబర్ 31న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జోరుగా మద్యం అమ్మకాలు
-మందు పార్టీలతో మస్తుగా న్యూ ఇయర్ జోష్
-తెల్లార్లూ వేడుకలు జరుపుకున్న యువత
-జల్సాలతో హోరెత్తిన పట్టణాలు, పల్లెలు
-డిసెంబర్ నెలలో రికార్డుస్థాయిలో రూ.401 కోట్ల మద్యం విక్రయాలు

(రంగారెడ్డిజిల్లా ప్రతినిధి-నమస్తే తెలంగాణ) : నెలకు 30 రోజులు, డిసెంబర్ నెలలో కూడా అన్నే రోజులు. కాకపోతే సంవత్సరానికి ముగింపు పలికే డిసెంబర్ నెలకు కొంత ప్రత్యేకత ఉంది. కొత్త ఏడాదికి స్వాగతం పలికే డిసెంబర్ నెల ఆబ్కారీశాఖకు 'కాసులు' కురిపించింది. ఎందుకంటే.. సంవత్సరంలో నెలవారీ మద్యం అమ్మకాల్లో ఈ నెలదే అగ్రస్థానం. ఆబ్కారీశాఖ ఆదాయంలో రాజధాని హైదరాబాద్ మహానగరానికి సమీపంలో ఉన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాదే మొదటి స్థానం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక కూడా మద్యం అమ్మకాల్లో రంగారెడ్డి జిల్లా ఫస్ట్ ప్లేస్. తాజాగా కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత కూడా ఆబ్కారీ శాఖకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా 'కామధేనువుగా' మారింది. ఈ ఆనవాయితీని జిల్లా నిలబెట్టుకోవడమే కాకుండా కొత్త రికార్డులను సృష్టిస్తున్నది. ఈసారి కొత్త సంవత్సరం వేడుకల మద్యం అమ్మకాల్లో రంగారెడ్డి జిల్లా రాష్ట్రంలో నెంబర్‌వన్‌గా నిలిచి తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. 2017 సంవత్సరానికి ముగింపు పలుకుతూ 2018 కొత్త ఏడాదికి స్వాగతం పలికే న్యూ ఇయర్ వేడుకల్లో జిల్లాలో మద్యం అమ్మకాలు చూస్తే కళ్లు తిరగకమానదు. డిసెంబర్ 31 ఒక్క రోజే రూ.50 కోట్ల మద్యం విక్రయాలు జరగడం గమనార్హం. అంటే రోజుకు సగటున కోటి రూపాయలకు పైగానే అమ్మకాలు సాగాయి. సంవత్సరం ఆఖర్లో మద్యం ధరలు పెరిగినా కొత్త ఏడాది వేడుకలపై ఏ మాత్రం ప్రభావం చూపలేదు. ఊహించినట్టుగానే మందుప్రియులు మద్యం కొనుగోలుకు పోటీపడ్డారు. ప్రత్యేకించి యువత మందు పార్టీలతో మస్తు ఎంజాయ్ చేశారు. దీంతో జిల్లాలో గతంలో కంటే అమ్మకాలు మరింత పెరగడంతో ఆబ్కారీశాఖకు గణనీయంగా ఆదాయం రావడం విశేషం.



ఒక్కరోజే రూ. 34 కోట్ల అమ్మకాలు..

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో డిసెంబర్ 31 వేడుకలు హోరెత్తాయి. కొత్త ఏడాదిని స్వాగతిస్తూ జిల్లా యావత్తు సంబురాల్లో మునిగి తేలింది. ప్రత్యేకించి యువత న్యూ ఇయర్ వేడుకలను మస్తు 'మందు'తో ఎంజాయ్ చేసింది. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా అంతటా అదే జోష్ కనిపించింది. అన్నివర్గాల కుటుంబాలు ఆర్థిక పరిమితులను బట్టి న్యూ ఇయర్ కేకుతో పాటు మద్యాన్ని కొనుగోలు చేశాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాలు అనే తేడా లేకుండా వైన్‌షాపుల ముందు మందుప్రియులు సాయంత్రం నుంచి రాత్రి వరకు బారులు తీరి కనిపించారు. పట్టణాలు, నగర శివారు ప్రాంతాల్లోని బార్లు, రెస్టారెంట్లు రద్దీగా దర్శనమిచ్చాయి. నగర శివార్లలో రిసార్టులు, క్లబ్‌లలో జరిగిన న్యూ ఇయర్ వేడుకల్లో యువత మస్తుగా మద్యం పార్టీలు చేసుకున్నారు. దసరా పండుగతో పోటీ పడి న్యూ ఇయర్ వేడుకలకు కూడా పోటీ పడి మద్యాన్ని కొనుగోలు చేసింది. గత యేడాదితో పోల్చితే ఈసారి న్యూ ఇయర్ వేడుకలను మస్తుగా మద్యం పార్టీలతో ఎంజాయ్ చేసింది. ఫలితంగా ఊహించినదానికంటే ఎక్కువే ఈసారి ఉమ్మడి జిల్లాలో మద్యం విక్రయాలు జరిగాయి. దీంతో సాధారణంగా రోజుకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రూ.8 నుంచి రూ.10 కోట్లలోపు ఆదాయం సమకూరుతుండగా ఈసారి డిసెంబర్ 31న రూ.34 కోట్లకు పైగా మద్యం అమ్మకాలు జరగడం విశేషం. ఈ ఒక్కరోజే అదనంగా రూ.20 కోట్ల మేరకు మద్యం విక్రయాలు పెరగడం గమనార్హం. డిసెంబర్ నెలాఖరులో పెంచిన మద్యం ధరలతో తాజాగా న్యూ ఇయర్ వేడుకల్లో పెరిగిన మద్యం అమ్మకాలతో ఈసారి ఆబ్కారీశాఖ ఖజానకు కాసులు కురిపించాయి.

డిసెంబర్ నెలలో రూ.401 కోట్ల మద్యం అమ్మకాలు..

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 412 మద్యం దుకాణాలు ఉన్నాయి. ఇందులో కొత్త రంగారెడ్డి జిల్లాలో 187, మేడ్చల్ జిల్లాలో 180, వికారాబాద్ జిల్లాలో 45 వైన్స్‌లు ఉన్నాయి. ఇవి కాకుండా ఉమ్మడి జిల్లాలో 200కు పైగా బార్లు ఉన్నాయి. సమైక్య రాష్ట్రంలో, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోనూ మద్యం అమ్మకాల్లో జిల్లా రాష్ట్రంలో నెంబర్‌వన్ స్థానంలో ఉంటున్నది. 2017-18 ఆర్థిక సంవత్సరంలోనూ మద్యం అమ్మకాల్లో ఇప్పటికే జిల్లా మొదటిస్థానంలో ఉంది. జిల్లాలో ప్రతి ఏటా మద్యం అమ్మకాలు గణనీయంగా పెరుగుతూ ప్రభుత్వానికి కాసులు కురిపిస్తున్నాయి. పండుగలు, ఉత్సవాలు, న్యూ ఇయర్ వేడుకల సమయంలో జిల్లాలో రికార్డు స్థాయిలో అమ్మకాలు జరుగుతాయి. ఈ ఏడాది దసరా, దీపావళి పెద్ద పండుగలు ఉండే అక్టోబర్, నవంబర్ నెలల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రూ.811 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. గతేడాది ఇదే సమయంలో రూ.639 కోట్ల మద్యాన్ని మాత్రమే విక్రయించారు. గతేడాది నూతన మద్యం పాలసీ అమల్లోకి వచ్చిన రెండు నెలల్లోనే ఆబ్కారీశాఖకు అదనంగా రూ.172 కోట్ల ఆదాయం వచ్చింది. తాజాగా 2017 కొత్త సంవత్సర వేడుకల నేపథ్యంలో ఒక్క డిసెంబర్ నెలలో రూ.401 కోట్ల మద్యం విక్రయాలు జరగడం విశేషం. ఇందులో 6,94,122 కేసుల(బాక్సులు) లిక్కర్, 8,10,146 కేసుల బీర్లు అమ్ముడుపోయాయి. గతేడాది 2016 న్యూ ఇయర్ వేడుకలకు ఉమ్మడి జిల్లాలో రూ.341 కోట్ల అమ్మకాలు మాత్రమే జరిగాయి. అప్పుడు 5,90,696 కేసుల లిక్కర్, 6,35,149 కేసుల బీర్ల కేసుల(బాక్సులు) విక్రయాలు జరిగాయి. గతంలో కంటే ఈసారి అదనంగా 1,03,426 కేసుల లిక్కర్, 1,74,997 బీర్ల కేసులు అదనంగా అమ్మకాలు జరగడంతో ఆబ్కారీశాఖకు రూ.60 కోట్లు అధికంగా ఆదాయం సమకూరింది.

జిల్లాను నెంబర్ వన్‌గా నిలుపుతాం

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి

వికారాబాద్, కలెక్టరేట్ : వికారాబాద్ జిల్లాకు అధికంగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి దిశగా నడిపించి రాష్ట్రంలో నెంబర్‌వన్‌గా నిలుపుతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి నివాసంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, రవాణా శాఖ జిల్లా అధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జిల్లాకు సంబంధించిన పలువురు నేతలు, ఎమ్మెల్యేలు, మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చేసి వారి ఆర్థికాభివృద్ధికి అధికారులంతా కృషి చేయాలని సూచించారు. మంత్రికి శుభాకాంక్షలు తెలిపినవారిలో ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు ఉన్నారు.



మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా రవాణా శాఖ అధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

పశుపోషణలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ మధుసూదన్



సురంగల్‌లో పర్యటించిన ఏడీ మధుసూదన్

మొయినాబాద్ : రైతులు పశుపోషణలో తగు జాగ్రత్తలు తీసుకుంటే పశువులు ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంటుందని పశుసంవర్ధక శాఖ చేవెళ్ల ఏడీ డాక్టర్ మధుసూదన్ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఐదు రోజులుగా కొనసాగుతున్న గాలికుంటూ టీకాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో గాలికుంటూ టీకాల కార్యక్రమం ఏర్పాటు చేశారు. గాలికుంటూ టీకాల కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశవులకు రైతులు తప్పనిసరిగా గాలికుంటూ టీకాలు వేయించుకోవాలని సూచించారు. పశువుల పెంపకంలో రైతులు సంరక్షణ చర్యలు తీసుకుంటే ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. పశువులకు వైద్యసేవలు అందించడానికి పశువైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పశువుల కోసం పశుగ్రాసం విత్తనాలను రాయితీపై ఇస్తుందని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పాడిరైతులకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి బిజయాదేవి తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ప్రజలకు అందుబాటులో మోడల్ మార్కెట్లు
- కాప్రాసర్కిల్‌లో రూ.1.38 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మంత్రి మహేందర్‌రెడ్డి, మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యే ప్రభాకర్



మల్లాపూర్‌లో రూ.40లక్షలతో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్లు తదితరులు

కాప్రా/మల్లాపూర్ : జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని డివిజన్ల సమగ్రాభివృద్ధియే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కాప్రా సర్కిల్ పరిధిలోని ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో దోమినార్ మజీద్ నుంచి ఫ్లోరా హోటల్ వరకు రూ.40 లక్షలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను, మల్లాపూర్ డివిజన్ బాబానగర్‌లో రూ.40లక్షలతో చేపట్టిన రోడ్డు పనులను మంత్రి ప్రారంభించారు. వీటితో పాటు హెచ్‌బీ కాలనీలో రూ. 50 లక్షలతో నిర్మించిన మోడల్ మార్కెట్ భవనం, వార్డు కార్యాలయం ఆవరణలో రూ.8లక్షలతో నిర్మించిన థర్మాకోల్ గది ప్రారంభోత్సవ కార్యక్రమాలకు మంత్రి, నగర మేయర్ బొంతు రామ్మోహన్, ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, ఉప్పల్ టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు పావనీరెడ్డి, గొల్లూరి అంజయ్య, పన్నాల దేవేందర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్, నగర మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులను వారికి దగ్గరలోనే అందుబాటులో ఉంచేందుకు మోడల్ మార్కెట్ భవనాలను ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. కార్పొరేటర్లు పావనీరెడ్డి, గొల్లూరి అంజయ్య, పన్నాల దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా డివిజన్ల అభివృద్ధికి నిధుల కేటాయింపు జరుగుతుందన్నారు. ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, ఉప్పల్ టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేసీఆర్ నెరవేరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్తరామారావు, టీఆర్‌ఎస్ నాయకులు బేతాల బాలరాజు, కాసం మహిపాల్‌రెడ్డి, మణిపాల్‌రెడ్డి, షేర్ మణెమ్మ, నర్సింహరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఏఎస్‌రావునగర్, మీర్‌పేట్ డివిజన్ల టీఆర్‌ఎస్ అధ్యక్షులు మురళీపంతులు, వంజరి ప్రవీణ్, శ్రావణ్ గౌడ్, రంగుప్రసాద్‌గౌడ్, కృష్ణవేణి, బోడాసు రవి, రాజు పెరిక, నరసింహ, రమేశ్, డీఈ బాలకృష్ణ, ఏఈ వేణు, డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాపోలు సతీశ్, ఆయా కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేద్దాం..

- మేడ్చల్ జిల్లాను.. అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుదాం!
- 2019 వేడుకలను కొత్త కలెక్టరేట్‌లో జరుపుకుందాం
- నూతన సంవత్సర వేడుకలలో కలెక్టర్ ఎంవీ రెడ్డి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎంవీ రెడ్డి


మేడ్చల్ జిల్లా, నమస్తే తెలంగాణ ప్రతినిధి : ప్రభుత్వ అధికారులందరూ అంకితభావంతో పని చేసి జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుదామని కలెక్టర్ ఎంవీ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలన్నారు. 2018 నూతన సంవత్సరంను పురస్కరించుకొని కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ కేక్ కట్ చేసి జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ జనాభా పరంగా పోల్చితే హైదరాబాద్ తర్వాత అతిపెద్ద జిల్లా మేడ్చల్ అని, కొత్తగా ఏర్పడిన జిల్లాను పలు రంగాల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని, భవిష్యత్తులో మరింత అభివృద్ధిని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా జిల్లాకు చెందిన అధికారులందరూ సమన్వయంతో పని చేశారని, మున్ముందు కూడా ఇదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేశామని, 2019 నూతన సంవత్సర వేడుకలను అంతాయిపల్లిలో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ భవనంలో జరుపుకుందామన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌మోహన్, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి ఉపేందర్‌రెడ్డి, డీఎఫ్‌వో సుధాకర్‌రెడ్డి, డీఆర్‌డీవో కౌటిల్య, డీఎంఅండ్‌హెచ్‌వో దాస్యానాయక్, సీపీవో సౌమ్యా, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణి, జిల్లా పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ కలెక్టరేట్ : 2018 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం కోలాహలంగా మారింది. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డికి, జేసీ ధర్మారెడ్డిలకు జిల్లా ఉన్నతాధికారులు బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీవో సౌమ్య, డీపీవో సురేశ్‌మోహన్, జిల్లా వైద్యాధికారి దాస్యానాయక్, జిల్లా యువజన క్రీడల అధికారి ఉపేందర్‌రెడ్డి, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రామచందర్‌రావు, జిల్లా స్త్రీ, శిశు, మహిళా సంక్షేమ అధికారి స్వరూపరాణి పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ అరెస్టు

సీతాఫల్‌మండి : ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణమాదిగ చేపట్టనున్న 48 గంటల దీక్షకు అనుమతిని ప్రభుత్వం తిరస్కరించింది. దీంతో పార్శిగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో మంగళవారం కార్యకర్తల సమావేశం అనంతరం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి దీక్షకు పూనుకోవడంతో అప్పటికే కార్యాలయం వద్ద మోహరించి ఉన్న పోలీసులు మంద కృష్ణమాదిగతో పాటు కార్యకర్తలను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి వివిధ పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. బందోబస్తులో సౌత్, నార్త్ జోన్ పోలీసులు డీసీపీ సుమతి, అడిషనల్ డీసీపీ శ్రీనివాసరావు, ఏసీపీలు రంగారావు, కె.శ్రీనివాసరావులతో పాటు ఇన్‌స్పెక్టర్లు కావేటి శ్రీనివాసులు, కిరణ్‌కుమార్, శ్రీధర్, ముషీరాబాద్, చిలకలగూడ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ



మేషం : ఈ రోజు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మీ తోబుట్టువుల సహాయ, సహకారాలు అవసరమవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ తొందరపాటు కారణంగా ఏదైనా వస్తువును పోగొట్టుకునే అవకాశముంది. మానసికంగా కృంగి పోకుండా ధైర్యంగా అడుగేయటం మంచిది. ఉద్యోగంలో ఉన్నతి సాధిస్తారు.



వృషభం : ఈ రోజు వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగవిషయంలోవిదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. గృహ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు.



మిథునం : మీ కుటుంబ సభ్యులతో కానీ, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఉదర సంబంధ లేదా మూత్ర సంబంధ అనారోగ్యం కారణంగా బాధపడతారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



కర్కాటకం : మీ పై అధికారులతో కానీ, సహోద్యోగుల తో కానీ, స్నేహ పూర్వకంగా మెలగటం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది. కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవస ం.




సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.



కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయటానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.




తుల : డబ్బు విషయంలో సామాన్యంగా ఉం టుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవటం కానీ, పెట్టుబడుల కారణంగా నష్టపోవటం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.




వృశ్చికం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. అలాగే మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి



ధనుస్సు : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొనీ డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.



మకరం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి.. విజయం మీ స్వంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.



కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పై అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు.



మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచెం శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన కానీ పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్ అవుతారు. ఆర్థిక విషయాలలో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

వందశాతం ఉత్తీర్ణతకు

ప్రణాళికతో ముందుకు..

- ఎస్‌ఎస్‌సీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- 90 శాతానికి పైగా సిలబస్ పూర్తి
- త్వరలోనే సిలబస్ పూర్తికి కసరత్తు
- మ్యాథ్స్, ఇంగ్లీష్‌పై ప్రత్యేక దృష్టి
- వెనుకబడిన విద్యార్థుల దత్తత
- పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు
- తనిఖీల కోసం ప్రత్యేక బృందాలు
- పరీక్షలకు హాజరుకానున్న

14,896 మంది విద్యార్థులు


మల్లారెడ్డిపల్లి పాఠశాలలో హాజరైన పదో తరగతి విద్యార్థులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ: పదో తరగతి పరీక్షలు సమీపిస్తుండడంతో ఈ ఏడాది మెరుగైన ఫలితాలను సాధించేందుకు జిల్లా విద్యాశాఖ పక్కా ప్లాన్‌ను రూపొందించింది. గతేడాది మ్యాథ్స్, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో అధిక మొత్తంలో విద్యార్థులు ఫెయిలవడంతో ఈ ఏడాది పునరావృతం కాకుండా మ్యాథ్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మరోవైపు మార్చి రెండో వారం నుంచి పది పరీక్షలు ప్రారంభం కానుండడంతో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో డిసెంబర్ మాసం నుంచే పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను షురూ చేశారు. పదో తరగతి సిలబస్‌కు సంబంధించి ఇప్పటి వరకు 90 శాతం పూర్తి కాగా,...ఎట్టిపరిస్థితుల్లోనూ మరో పదిహేను రోజుల్లోగా అన్ని సబ్జెక్టుల సిలబస్‌ను పూర్తి చేసి, రివిజన్ తరగతులు ముమ్మరం చేసేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. అంతేకాకుండా చదువులో వెనుకబడిన విద్యార్థులపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక నజర్ పెట్టింది. ముఖ్యంగా ఎస్‌ఎస్‌సీలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు చదువులో వెనుకబడిన విద్యార్థులను పది మంది విద్యార్థుల చొప్పున ఒక్కొక్క ఉపాధ్యాయుడు దత్తత తీసుకునే వినూత్న కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా అన్ని పాఠశాలల్లో కొనసాగిస్తున్నారు. అయితే మరోవైపు గతేడాది అమలుచేయని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధించి ఈ ఏడాది అన్ని పరీక్షా కేంద్రాల్లోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఏదేమైనప్పటికీ ఈ ఏడాది వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకుగాను విద్యాశాఖ అధికారులు తీవ్ర కసరత్తు చేస్తున్నారు.

అన్ని స్కూళ్లలో ప్రత్యేక తరగతులు...

పదో తరగతి పరీక్షల్లో ఈ ఏడాది మెరుగైన ఫలితాలను సాధించేందుకుగాను అన్ని స్కూళ్లలో ఇప్పటికే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో అక్టోబర్ మాసంలోనే ప్రత్యేక తరగతులు ప్రారంభంకాగా, మిగతా అన్ని స్కూళ్లల్లో నవంబర్, డిసెంబర్ మాసం నుంచి షురూ అయ్యాయి. ఎస్‌ఎస్‌సీ ప్రత్యేక తరగతులను ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు, సాయంత్రం 4.45 గంటల నుంచి 5.45 గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఒక్కో రోజు ఒక్కో సబ్జెక్టుపై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ రోజుకో ఉపాధ్యాయుడు ప్రత్యేక తరగతుల్లో పాల్గొంటున్నారు. ప్రత్యేక తరగతులకు ఏ ఒక్క ఉపాధ్యాయుడు గైర్హాజరుకాకుండా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు తనిఖీలు చేస్తున్నారు. అదే విధంగా జిల్లాలో ఈ ఏడాది పది పరీక్షలకు 14,896 మంది విద్యార్థులు పాల్గొననున్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 12,950 మంది విద్యార్థులు కాగా, ప్రైవేట్ విద్యార్థులు 1664 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్షకు హాజరుకానున్న రెగ్యులర్ విద్యార్థుల్లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 10,065 మంది విద్యార్థులు, ఎయిడెడ్ పాఠశాలలకు చెందిన 375 మంది విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన వారు 2510 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. జిల్లావ్యాప్తంగా పదో తరగతి పరీక్షలకుగాను 70 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించగా,...వీటిలో రెగ్యులర్ పరీక్ష కేంద్రాలు 61, 9 ప్రైవేట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అదే విధంగా జిల్లావ్యాప్తంగా 1073 ప్రభుత్వ పాఠశాలలుండగా,...160 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలున్నాయి.

మ్యాథ్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి...

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో గతేడాది దెబ్బతీసిన మ్యాథ్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై జిల్లా విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. గతేడాది ఎస్ఎస్‌సీలో 70 శాతానికి పైగా ఉత్తీర్ణత సాధించారు. ముఖ్యంగా ఉత్తీర్ణత తగ్గడానికి మ్యాథ్స్, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో గతేడాది ఉత్తీర్ణత శాతం తగ్గడమే కారణం. దీంతో ఈ ఏడాది ఎస్ఎస్‌సీలో మెరుగైన ఫలితాలను సాధించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. ఈ ఏడాది మ్యాథ్స్, ఆంగ్లం సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత తగ్గకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు. అదే విధంగా గతేడాది నుంచే పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధించి ఈ ఏడాది నుంచి అమలు చేసే యోచనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. సీసీ కెమెరాల విధానంతో కొంత మంది విద్యార్థులు భయాందోళన చెందుతుండొచ్చు కానీ నాణ్యమైన విద్యతో కూడిన ఫలితాలు వస్తాయని సంబంధిత అధికారులు అంటున్నారు.

చదువులో వెనుకబడిన విద్యార్థుల దత్తత...

పదో తరగతిలో మంచి ఫలితాలను సాధించేందుకు జిల్లా విద్యాశాఖ గతేడాది శ్రీకారం చుట్టిన వినూత్న కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గతేడాది కేవలం చదువులో వెనుకబడిన విద్యార్థులనే దత్తత తీసుకున్నారు. అయితే ఈ ఏడాది పదో తరగతిలోని అందరు విద్యార్థులను దత్తత తీసుకొని ఏ సబ్జెక్టుల్లో అయితే విద్యార్థులు వెనుకబడి ఉన్నారో ఆ సబ్జెక్టుల్లో మెరుగపడేలా దత్తత తీసుకున్న ఉపాధ్యాయులు చర్యలు చేపట్టారు. అదే విధంగా ఒక్కో ఉపాధ్యాయుడు పది మంది విద్యార్థుల చొప్పున దత్తత తీసుకున్నారు. అంతేకాకుండా పదో తరగతి యాక్షన్ ప్లాన్ పక్కాగా అమలుచేస్తున్నారో లేదో తెలుసుకునేందుకుగాను అన్ని పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు చేసేందుకుగాను ప్రత్యేక బృందాలను జిల్లా విద్యాశాఖ అధికారి నియమించారు. జిల్లా వ్యాప్తంగా ఒక ప్రధానోపాధ్యాయుడు, ఒక స్కూల్ అసిస్టెంట్‌తో కూడిన మూడు బృందాలు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పదో తరగతి ప్రత్యేక తరగతులు, విద్యార్థుల దత్తత తదితర కార్యక్రమాలను సరిగ్గా అమలుచేస్తున్నారో లేదో తనిఖీలు చేయనున్నారు.

పదిలో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం
డీఈవో రేణుకా దేవి



పదో తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రయత్నిస్తామని డీఈవో రేణుకా దేవి తెలిపారు. మరో 15 రోజుల్లో సిలబస్ పూర్తి చేస్తామన్నారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ఆదేశాలు అందలేదని, సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తే దానికి సంబంధించి చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో అన్ని పాఠశాలల్లోనూ ఉత్తీర్ణత శాతం పెరిగేలా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో సూచించారు.

క్రీడలతో సమాజంలో గుర్తింపు


క్రీడలను ప్రారంభిస్తున్న ఏబీబీఎస్ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌నాయక్

కులకచర్ల : క్రీడలతోనే మంచి గుర్తింపు వస్తుందని అఖిల భారత బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌నాయక్ పేర్కొన్నారు. మంగళవారం కులకచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ తండాలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించి మాట్లాడుతూ.. క్రీడలతోనే మంచి గుర్తింపు లభిస్తుందని క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడలు మానసికోల్లాసానికే కాకుండా శారీరక దారుఢ్యానికి దోహదం చేస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికి తీసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండే ఎక్కువగా జాతీయ క్రీడల్లోకి వెళుతున్నారని తెలిపారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. యువజన సంఘాలు జిల్లా స్థాయిలో క్రీడాపోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం ఎంతగానో చేయూతనందిస్తోందని దీన్ని గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జై సేవాలాల్ యువజన సంఘం సభ్యులు, వివిధ గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులతో రవీందర్‌నాయక్

రైతుల సంక్షేమం కోసమే కొనుగోలు కేంద్రాలు




చేవెళ్లలో కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న
ఎమ్మెల్యే కాలె యాదయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ దేవుని విజయలక్ష్మీ శర్వలింగం, ఎంపీపీ బాల్‌రాజ్

- **కందుల కొనుగోలతో మద్దతు ధర**
- **చేవెళ్ల,షాద్‌నగర్, సర్దార్‌నగర్,అమనగల్లులో ఏర్పాటు**
- **కంది పంటకు క్వింటాళుకు రూ. 5250లు**
- **రూ. 200 బోనస్‌తో కలిపి రూ. 5450 చెల్లింపు**
- **చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

చేవెళ్ల, నమస్తే తెలంగాణ : రైతులకు అందుబాటులో కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలన్న ఉద్ధేశ్యంతో రైతులకు ప్రభుత్వం అన్ని రకాల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తుందని అన్నారు. మంగళవారం చేవెళ్లలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో ఎంపీపీ బాల్‌రాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవుని విజయ లక్ష్మీ శర్వలింగం,వైస్ చైర్మన్ మాణిక్యరెడ్డిలతో కలిసి నాఫెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...జిల్లాలోని చేవెళ్ల,షాద్‌నగర్, సర్దార్‌నగర్,ఆమనగల్లు నాలుగు ప్రాంతాల్లో కందుల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈసారి జిల్లాలో కందుల సాగు ఎక్కువగా ఉందని,అందుకు అనుగుణంగా కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దళారులకు అమ్ముకోకుండా నేరుగా మార్కెట్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అమ్ముకోవాలని సూచించారు. కంది పంటకు క్వింటాలుకు రూ. 5250 ఇస్తుండగా అదనంగా రూ. 200 బోనస్‌తో కలిపి రూ. 5450 రైతులకు అందిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. జనవరి 1 నుంచి రైతులకు వ్యవసాయానికి 24గంటల పాటు నిరంతరం విద్యుత్ అందివ్వడం జరుగుతుందన్నారు. వచ్చే వానాకాలం పంట నుంచి రైతులకు పంటల సాగుకు పెట్టుబడుల ఖర్చు నిమిత్తం ఎకరాకు రూ. 8వేలు రైతుల ఖాతాలో జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలోని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సీఎం ముందు చూపుతో పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే జిల్లాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా చేవెళ్ల నియోజకవర్గంలో 13వేల 48 క్వింటాళ్ల మక్కలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ డీసీఎంఎస్ జిల్లా అధికారి శివారెడ్డి,ఏజీఎం పాండురంగం, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి శివారెడ్డి, నాయకులు దేవుని శర్వలింగం, పాండు యాదవ్, మార్కెట్ కమిటీ కార్యదర్శి హైమద్, మాధవరెడ్డి, మంగలి వెంకటేశ్, నారాయణరెడ్డి, పెంటారెడ్డి తదితరులున్నారు.